సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

ఆదివారం • 18 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 202 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



కబ్జాలకు రహదారి
పోలీస్ అధికారి

భీమిలిలో భూదందా
బాధితులకు బెదిరింపులు
విచారణకు సీపీ ఆదేశం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అన్యాయంగా కొందరు కబ్జా కోరులు భూమి లాగేసుకుంటుంటే బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసు అధికారికి కబ్జాకోరుల కొమ్ముకాయడం సంచలనం రేపుతోంది. భీమునిపట్నం పరిధిలో జరుగుతున్న ఈ దారుణం యావత్ పోలీసు శాఖకే మచ్చ తెచ్చింది. ఆఖరకు ఒక ఎమ్మెల్యే ఆదేశించినా కూడా పోలుసులు కేసును ముందుకు కదపడం లేదు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. భీమునిపట్నం మండలం కె.నగరపాలెం పంచాయతీలో చేరిన నగరపాలెం రెవెన్యూ కాపులుప్పాడలో సర్వే నెంబరు 302/ఎలో 0.35సెంట్లు, సర్వే నెంబరు 302/6లో 0.15సెంట్లు, వెరసి 0.50సెంట్ల భూమినని ముమ్మన విజయ లక్ష్మి అనే మహిళ కె.నగరపాలెం పంచాయతీ పరిధిలోనని మంగమారిపేట గ్రామానికి చెందిన గరికిన నూకన్న కుమారుడు దాసు, దాసు కుమారుడు నూకరాజు, అదే గ్రామానికి చెందిన గరికిన నూకన్న కుమారుడు నరసమ్మ, నరసమ్మ కుమారుడు దాసు, అప్పలరాజుల వద్ద న్యాయబద్ధంగా కొనుగోలు చేశారు. దీనిపై తహశీల్దార్ గ్రామ సభ నిర్వహించి హక్కులు విజయలక్ష్మికే ఉన్నాయని ధృవీకరించుకుని, ఎలాంటి అక్షేపణలు లేనందున పాసు పుస్తకం, టైటిల్ డీడ్ జారీ చేశారు. గడిచిన ఆరేళ్లుగా ఆ భూమిలో వివిధ రకాల ఫలసాయాలు అందించే మొక్కలను పెంచుతూ విజయలక్ష్మి అనుభవంలో ఉన్నారు. అది విజయలక్ష్మి అనే మహిళలకు చెందిన భూమిగా హెచ్చరిక మిగతా 2లో ▶

కబ్జాకోరుల్లో ఉపాధ్యాయుడు



భూమి కబ్జాకు పాల్పడిన వారిలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉండడం గమనార్హం. ఏ3 నిందితుడిగా ఉన్న గిరికిన పరదేశి కాపులుప్పాడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు.సమాజాన్ని చక్కదిద్దాల్సిన ఉద్యోగంలో ఉండి ఇలా ఆక్రమణలకు పాల్పడడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వెంటనే అతడిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ఇకపోతే పోలీసులకు ఫిర్యాదు అందించిన దగ్గర నుంచి సదరు ఉపాధ్యాయుడు పరారీలో ఉన్నాడు.

చట్టంలో లేనివి కూడా
అమలు చేశాం



ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాం
జాతీయ రహదార్లకు లక్ష కోట్లు ఇచ్చాం
జ్యూట్ కార్పొరేషన్ జోనల్ కార్యాలయ ప్రారంభ సభలో ఎంపీ హరిబాబు

డాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్ : ఏ రాష్ట్రానికి అందించని సహకారాన్ని కేంద్రం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు కల్పించిందని ఎంపీ కంభంపాటి హరిబాబు అన్నారు. నగరంలో జీవిఎంసీ ప్రధాన కార్యలయం దరి రామ్‌నగర్‌లో శనివారం జ్యూట్ కార్పోరేషన్ జోనల్ కార్యాలయాన్ని ఆయన జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రస్తుతం ఏపీలో చర్చ జరుగుతోందని, కేంద్రంప్రభుత్వం ఆంధ్రాకు ఏమీ చేసిందని ప్రశ్నించడం సబబు కాదన్నారు. కాగా విభజన చట్టంలో వున్నవి, లేనవి కూడా రాష్ట్రానికి అందిస్తూ అభివృద్ధి కేంద్రం కృషి చేస్తుందన్నారు. జ్యూట్ కార్పోరేషన్ జోనల్ కార్యాలయం విశాఖలో ఏర్పాటు కూడా కేంద్ర సహకారమేనని, అది చట్టంలో మిగతా 2లో ▶

వామ్మో ఇది మామూలు స్కెచ్ కాదు


కాంతమ్మ ఉండగానే జీవీఎంసీలో ఆదిలక్ష్మి ఉద్యోగం
తన పేరు, తల్లి పేరు మార్చి నకిలీ బ్యాంకు అకౌంట్
నాలుగేళ్ల పాటు ఆ ఖాతాలోకే జీతాలు





విశాఖపట్నం,న్యూస్‌లీడర్: భార్య స్థానంలో ఉంటూ చెల్లెలిగా నటించి జీవీఎంసీలో ఉద్యోగం కొట్టేయాలని చూస్తున్న మొండి ఆదిలక్ష్మి వ్యవహారం చిన్నదేమీ కాదు. ఈ కేసు విషయంలో తవ్వుతున్న కొద్దీ నిజాలు వెలుగులోనికి వస్తున్నాయి. ఆశ్చర్య పోయే విషయం ఏమిటంటే మిగతా 2లో ▶

పీఎన్‌బీ కేసు
కీలక సూత్రధారి అరెస్ట్



ఢిల్లీ: బ్యాంకింగ్ రంగంలోనే సంచలనం సృష్టిస్తోన్న పంజాబ్ నేషనల్ బ్యాంకు(పీఎన్‌బీ) రూ.11వేల కోట్ల కుంభకోణానికి సంబంధించిన కీలకమైన వ్యక్తిని శనివారం సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కేసులో కీలకమైన వ్యక్తి పీఎన్‌బీ మాజీ డిప్యూటీ మేనేజర్ గోకుల్‌నాథ్ శెట్టి, ఎస్‌డబ్ల్యూఓ(సింగిల్ విండో ఆపరేటర్) మనోజ్ కారట్, నీరవ్ మోదీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు చెందిన అధికారి హేమంత్ భట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ముంబయిలోని సీబీఐ మిగతా 2లో ▶



సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | ఆదివారం 18-2-2018

పీఎన్‌బీ కేసు

(మొదటిపేజీ తరువాయి)

ప్రత్యేక న్యాయస్థానం ఎదుట ఈ ముగ్గురినీ హాజరుపరచనున్నారు. రూ.11వేల కోట్ల కుంభకోణంలో నీరవ్ మోదీకి శెట్టి సహాయం చేసినట్లు అధికారులు తెలిపారు. శెట్టి ఇంట్లో గురువారం, శుక్రవారం సీబీఐ అధికారులు పలు సోదాలు జరిపారు. ఈ ముగ్గురుపై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ, అతడి భాగస్వామి మెహుల్ చోక్సీలు.. పీఎన్‌బీకు రూ.11,400కోట్ల మేర కుచ్చుటోపీ పెట్టిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఈ కేసు సంచలనం సృష్టించింది. చోక్సీకి చెందిన గీతాంజలి సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు వరుసగా దాడులు చేపట్టారు. ఇప్పటికే వీరిద్దరి పాస్‌పోర్టులను విదేశాంగ శాఖ తాత్కాలికంగా రద్దు చేసింది. ఈ కేసు వెలుగులోకి రాక ముందే వీరిద్దరూ విదేశాలకు చెక్కేశారు. దేశం విడిచి వెళ్లిపోయిన నీరవ్, చోక్సీల ఆచూకీ కోసం సీబీఐ అధికారులు ఇంటర్‌పోల్ అధికారుల సహాయం కోరారు.

కబ్జాలకు రహదారి.. పోలీస్ అధికారి

(మొదటిపేజీ తరువాయి)

బోర్డు కూడా ఉంది. కానీ ఈ నెల 4వ తేదీన గరికన సూకరాజు, గరికిన అప్పారావు, గరికన పరదేశి, గరికిన శ్రీను అనే నలుగురు ఆ భూమిని ఆక్రమించే ప్రయత్నం చేశారు. విజయలక్ష్మి వేసుకున్న ఫెన్సింగ్‌ను జేసీబీతో కూలదోసి మొక్కలను కూడా ధ్వంసం చేశారు. అయితే అప్పటికే ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా బైండోవర్ చేయించారు. ఆ తర్వాత కూడా వారు కొత్తగా ఫెన్సింగ్ పోల్స్ వేశారు. వాస్తవానికి ఆక్రమణ జరిగిన రోజున బాధితులు హైదరాబాద్‌లో ఉన్నారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకుని ఇక్కడికి వచ్చాక కబ్జాకోరుల నుంచి బెదిరింపులు ఎదురయ్యాయి. దీనిపై విజయలక్ష్మి తరపున ఆమె భర్త సూర్యారావు భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ భీమిలి సీఐ మాత్రం ఆది నుంచి ఆక్రమణదారులకు కొమ్ము కాస్తూ వచ్చాడు. అయితే పోలీసుల నుంచి రక్షణ కరువైంది. ఈ నెల 6వ తేదీన ఫిర్యాదు చేస్తే 7వ తేదీ వరకు కనీస స్పందన లేదు. ఏదో ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేయాల్సిందిపోయి ఆక్రమణదారులతో కేవలం బైండోవర్ చేయించి వదిలేశారు. 8వ తేదీ నుంచి సీఐ బేరాలు మొదలు పెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే రోజున ఫైల్‌ను ఎస్ఐ శ్రీనివాసరావుకు అప్పగించారు. 9వ తేదీన బాధితులు నగరంలోని ఒక ఎమ్మెల్యేను ఆశ్రయించగా ఆయన సైతం సీఐ బాల సూర్యారావుకు ఫోన్ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అయినా ఫలితం శూన్యం. 10వ తేదీన ఎలాగోలా ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు అందులో ల్యాండ్ గ్రాబింగ్‌కు చెందిన సెక్షన్లు ఏవీ నమోదు చేయలేదు. కేవలం ఆయన నిందితులకు వత్తాసు పలకడంతోనే సరిపెడుతున్నారు తప్పించి బాధితుల గోడు పట్టించుకోవడం లేదు. ఇకపోతే నిందితుల్లో ఏ3గా ఉన్న గరికిన పరదేశి ప్రభుత్వ ఉద్యోగి. పైగా ఉపాధ్యాయుడు. ఎంతో బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉండి కూడా ఆయన కబ్జాలకు తెగబడడం శోచనీయం. ఇకపోతే నిందితుల పరిస్థితి ఎలా ఉందంటే ఏకంగా పోలీసులపైనే బెదిరింపులకు దిగుతున్నారట. కేసులు పెట్టుకుంటే పెట్టుకోమని, తమకేమీ పోలీసు స్టేషన్ కొత్త కాదని వారు తెగేసి చెబుతున్నారట. దీన్ని బట్టి పరిస్థితి ఎలా ఉందోఅర్థం చేసుకోవచ్చు. పోలీసుల చేతకాని తనం వలనే ముద్దాయిలు రెచ్చిపోతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.అయితే ఈ విజయ లక్ష్మి నగర పోలీసు కమిషనర్ టి.యోగానంద్‌కు ఫిర్యాదు చేసింది. ఆయన కేసును డీసీపీకి అప్పగించరగా ప్రస్తుత ఏసీపీ స్థాయి అధికారితో విచారణ జరిపిస్తున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే కమిషనర్ దృష్టికి వెళ్తే గానీ ల్యాండ్ గ్రాబింగ్ కేసుల్లో కదలిక రాదనే విషయాన్ని. నగరంలో లెక్కకు మిక్కిలిగా కబ్జాలు జరగడం వెనుక పోలీసుల ప్రోత్సాహం ఉందనేది ఈ ఘటనను చూస్తే తెలుస్తోంది. వెంటనే ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, పోలీసుల వైఖరిపైనా విచారణ జరిపించాలని బాధితులు కోరుతున్నారు.

రక్షణ కల్పించాలి....

ఆక్రమణదారుల నుంచి తమకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో పోలీసులు రక్షణ కల్పించాలని విజయలక్ష్మి కోరుతోంది. తమ సొంత భూమిని దౌర్జన్యంగా లాగేసుకునేందుకు చూస్తున్నా పోలీసుల నుంచి సరైన స్పందన లేకపోవడం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేస్తోంది. తాము ఎవరి వద్ద అయితే కొనుగోలు చేశామో రికార్డులతో సహా పోలీసులకు చూపించామని, అవతలి వారి వద్ద ఎలాంటి రికార్డులు లేవని చెబుతోంది. ఇప్పుడు ఆక్రమణదారులు ఆ భూమి తమదంటూ దౌర్జన్యానికి దిగడం ఎలాంటి చర్య అనేది పోలీసులు ఆలోచించకపోవడం దారుణమని చెబుతోంది. ఏమైనా ఇప్పటికే తమపై బెదిరింపులు ఉన్నందున పోలీసు ఉన్నతాధికారులు స్పదించి రక్షణ కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేస్తోంది.

మాకు వెళ్లే హక్కు ఉంది.. అది మా భూభాగం

దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడంపై చైనా చేసిన విమర్శలను భారత్ తిప్పికొట్టింది. అరుణాచల్‌కు తమ నేతలు, ప్రజలు వెళ్లేందుకు పూర్తి అధికారం ఉందని భారత్ అధికారులు స్పష్టం చేశారు. చైనా విమర్శలపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి రవీశ్‌కుమార్ స్పందించారు. 'అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లోని అంతర్భాగం. మా నేతలు, ప్రజలు అక్కడ పర్యటించేందుకు పూర్తి హక్కు ఉంది' అని ఆయన మీడియా ముఖంగా చెప్పారు.రెండు రోజుల క్రితం మోదీ అరుణాచల్‌లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన విషయం తెలిసిందే. మోదీ పర్యటనపై చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యటనకు వ్యతిరేకంగా తాము దౌత్యపరమైన నిరసన చేపడతామని వెల్లడించింది. వివాదాస్పద ప్రాంతాల్లో భారత అధికారులు పర్యటించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చైనా విదేశాంగశాఖ ప్రతినిధి జెంగ్ షువాంగ్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. అరుణాచల్‌లోని కొన్ని ప్రదేశాలు దక్షిణ టిబెట్‌లో భాగమని చైనా వాదిస్తోంది. గతంలో ప్రముఖ బౌద్ధమత గురువు అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడాన్ని ఇదే విధంగా వ్యతిరేకించింది. ఆయన అక్కడ పర్యటించేందుకు అనుమతించిన భారత్ అధికారులపై చైనా తీవ్ర విమర్శలు కూడా చేసింది.

వామ్మో ఇది మామూలు స్కెచ్ కాదు

(మొదటిపేజీ తరువాయి)


కారుణ్య నియామకాల ప్లాన్ ఇప్పటిది కాదు. ఎప్పుడో దీనికి పక్కా స్కెచ్ వేశారు.మొండి కాంతమ్మ బతికుండగానే ఆదిలక్ష్మి తన పేరును లక్ష్మిగా కుదించుకుని జీవీఎంసీలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగం కూడా చేసేసింది. మొండి లక్ష్మి తన తల్లిపేరును కాంతమ్మగా చూపిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో ఒక నకిలీ అకౌంట్ తెరిచింది. 2012 నుంచి 2016వరకు సుమారు నాలుగేళ్ల పాటు ఆమె జీవీఎంసీలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగం చేసింది. ఆ నాలుగు సంవత్సరాలు ఆమె జీతం నకిలీ బ్యాంకు అకౌంట్‌లోకే జమ అయ్యేది. అంటే జీవీఎంసీలో ఎలాగోలా కాంతమ్మను తల్లిగా చూపిస్తూ చేరిపోతే ఆ తర్వాత ఆమె ఉద్యోగం కొట్టేయడం సులువు అవుతుందనుకున్నారు.అయితే ఇంతలోగా విషయం బయటకు పొక్కడంతో ఫైల్‌ను అధికారులు తాత్కాలికంగా పక్కన పెట్టేశారు. కానీ లోలోపల జరగాల్సిన తతంగం నడుస్తూనే ఉంది. ఆదిలక్ష్మి తన పేరు మార్చుకుని కాంట్రాక్టు ఉద్యోగంలో చేరడం వెనుకా అధికారుల హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజానికి ఆమె అడ్డదారిలో ఉద్యోగం పొందడానికి చేస్తున్న ప్రయత్నాలపై అధికారులు స్పందించి పోలీసు ఫిర్యాదు ఇవ్వాలి. దానికి ముందుగా ఆమెకు సంబంధించిన ఫైల్‌ను పూర్తిగా రద్దు చేయాలి. కానీ ఇప్పటికీ ఫైల్ నడుస్తోంది. సీ సెక్షన్‌లో ఆర్‌సీ నెంబరు 16365/17/సి2తో ఒక ఫైల్ ఉంది. ఈ సరికే కృష్ణమూర్తి తాను వికలాంగుడిని కావడం వలన ఉద్యోగం తన భార్యకు ఇవ్వాలని మున్సిపల్ శాఖకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో అక్కడ నుంచి ఎంత మాత్రం సానుకూల ధోరణిలో ఆదేశాలు అందినా వెంటనే ఉద్యోగం ఇచ్చేయడానికి ఫైల్‌ను సిద్ధం చేసిపెట్టుకున్నారు. దీనిపై సహ చట్టం కార్యకర్త గుత్తుల త్రిమూర్తి పోరాడుతున్నారు. న్యాయం ప్రకారం అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలన్నది ఆయన డిమాండ్. అధికారులు ఈ విషయాన్ని గమనించి ఫైల్‌ను పూర్తిగా రద్దు చేయాలని త్రిమూర్తి కోరుతున్నారు.

మాకు ప్రాణభయం ఉంది:

బందారు మహాలక్ష్మి, కాంతమ్మ కూతురు
బందారు నాగరాజు, మహాలక్ష్మి కొడుకు

జీవీఎంసీ ఉద్యోగ నియామకం విషయంలో తమకు పూర్తిగా అన్యాయం జరుగుతోందని కాంతమ్మ అసలు కూతురు బందారు మహాలక్ష్మి, ఆమె కొడుకు బందారు నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు అనందరావు నుంచి ప్రాణభయం ఉందంటోన్నారు. జీవీఎంసీ గుర్తింపు యూనియన్ అధ్యక్షులు అనందరావు వలనే తమకు ఈ గతి పట్టిందని చెబుతున్నారు. అడ్డదారిలో ఉద్యోగం కొట్టేయడానికి కృష్ణమూర్తి చేస్తున్న ప్రయత్నాలపై లీడర్ పత్రిక రాసిన కథనాలన్నీ వాస్తవమేనని చెప్పారు. దానికి తాను ప్రత్యక్ష సాక్ష్యమని కూడా తెలిపారు. అనందరావుకు 3 లక్షల రూపాయల లంచం ఇవ్వడానికి బేరం కుదుర్చుకున్నాక ఆ డబ్బును తన కొడుకే అప్పు చేసి తీసుకొచ్చి ఇచ్చాడని తెలిపారు. అయితే తన తల్లి మరణానంతరం రావాల్సిన డబ్బులో కొంత భాగం ఇచ్చాక మిగిలిన దాని కోసం తన కుమారుడు అనందరావును నిలదీయడం వలన అతడు తమపై కక్ష కట్టాడని, ఏదైనా చేస్తాడేమోనే భయం కూడా ఉందని అంటున్నారు. తమను పూర్తిగా పక్కన పెట్టడం కోసం అనందరావు కృష్ణమూర్తితో కలిసి తప్పుడు ప్రకటనలు చేస్తున్నాడని చెప్పారు. పోలీసులు సుమోటోగా కేసు స్వీకరించి తమకు రక్షణ కల్పించాలని మహాలక్ష్మి, నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆమె లేకపోతే.. మరింత ప్రాణనష్టం జరిగేది



న్యూయార్క్: ఓ వైపు విద్యార్థి తుపాకీతో తోటి విద్యార్థులపై విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడుతున్నాడు. పాఠశాల కారిడార్‌లో తిరుగుతూ కనిపించిన వారిని కనిపించినట్లు కాల్చేస్తున్నాడు. ప్రమాదాన్ని గమనించిన ఓ భారతీయ-అమెరికన్ ఉపాధ్యాయురాలు భయ పడిపోకుండా ఎంతో దాకచక్యంగా వ్యవహరించింది. ఆమె ఎంతో ధైర్యంగా పిల్లలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడగలిగింది.

చట్టంలో లేనివి కూడా అమలు చేశాం

(మొదటిపేజీ తరువాయి)

లేకపోయిన చేసిందన్నారు.దేశవ్యాప్తంగా వున్న 125 కోట్ల ప్రజలున్న జాతీయ రహదార్లు ఏర్పాటుకు 7 లక్షలు కోట్లు మంజూరు కాగా అందులో ఆంధ్రాకు లక్ష కోట్లు ఇచ్చిందంటే ఏపీపై కేంద్రంప్రభుత్వానికి వున్న శ్రద్ధ తెలయపరుస్తుందని చెప్పారు. అలాగే రాష్ట్రం విడిపోయిన తర్వాత పాస్‌పోర్టు కార్యాలయాలను జోనల్‌గా విశాఖకు అందించందని, రాష్ట్రంలో విజయవాడ, భీమవరంలో కూడా కార్యాలయాలు ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో అంశాలు 10 సంవత్సరాల్లో పూర్తి చేయాలని, అయితే ఈ నాలుగేళ్ళలోనే మూడు, నాలుగేళ్ళ మినహా అన్ని పూర్తి చేసిందన్నారు. ఎంత వీలుంటే అంతా త్వరగా మిగిలిన అంశాలు కూడా పూర్తి చేయడానికి కేంద్రం కృషి చేస్తుందని వెల్లడించారు.జోనల్ కార్యాలయం విశాఖలో ప్రారంభించడం సంతోషదాయకం, గతంలో రైల్వేలో పనిచేసిన కేవీఆర్ మూర్తి జూట్ కార్పోరేషన్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించడం, విశాఖతో వున్న సత్సంభంతో ఇక్కడే జోనల్ కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ నుండే ఆంధ్రా, ఒరిస్సా ప్రాంతాలకు సంబంధించి కార్యాకలాపాలు పర్యవేక్షణకు దోహదపడుతుందన్నారు. అలాగే జూట్ ఉత్పత్తి నైపుణ్యా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, దాని ద్వార శిక్షణ పొందినవారికి సహాయ, సహకారాలు, ముద్రా రుణాలు అందిస్తామన్నారు. వర్షాధారితమైన పంట కావడం వలన శ్రీకాకుళం, విజయనగరాల్లో ఎక్కువగా పండుతుందన్నారు. ప్లాస్టిక్ పత్యామ్నాయంగా జూట్‌ను వాడటం వలన పర్యావరణాన్ని రక్షించుకోవడమే కాకుంగా చాలా సులభంగా వస్తువులను క్యారీ చేసేందుకు వీలుంటుందన్నారు. ఏయూ వీసీ జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ విశాఖలో జోనల్ కార్యాలయం ప్రారంభించడం ఆనందాయకమన్నారు. స్వచ్ఛసర్వేక్షణలో విశాఖ మూడోవ స్థానం దక్కించుకుందన్నారు. భవిష్యత్తులో మొదటి స్థానంలో రావాడనికి ప్రతి ఒక్కరి కృషి అవసరమన్నారు. అలాగే ఆంధ్రా విశ్వవిద్యాలయం స్వచ్ఛసర్వేక్షణలో భాగంగా 10వేల మంది సిబ్బంది, విద్యార్థులు సహాకారంతో క్లీన్ యూనవర్శిటీగా తీర్చిదిద్దామన్నారు.పక్కృతి అందిస్తున్న జ్యూట్‌తో తయారైన ఉత్పత్తులు వాడకంతో పర్యావరణాన్ని రక్షించుకోగలమన్నారు.

జేసీఐ ఛైర్మన్ అండ్ డైరెక్టర్ మాట్లాడుతూ కేవీఆర్ మూర్తి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న మొట్టమొదటిసారిగా విశాఖలో కేంద్రం సహకారంతో జోనల్ కార్యాలయ్ని ఏర్పాటు చేసామన్నారు. కలకత్తా దూరం కావడంతో విశాఖ నుండి జ్యూట్ ఉత్పత్తి వ్యాపర వ్యవహారాలు చేసేందుకు ఇక్కడ ప్రాంతాలకు అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు.

అనంతరం జ్యూట్‌తో తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శనను అతిధులు తిలకించారు. జేసీఐ సంస్థ ప్రతినిధులు ముందుగా అతిధులు ఎంపీతో పాటు వీసీ నాగేశ్వరరావు, లీడర్ ఎడిటర్ వి.వి.రమణమూర్తి, మోహన్ వెంకటరామ్‌లకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ పాత్రుడు దాస్ గుప్తా, జోనల్ మేనేజర్ సంతోష్ ఒబారే, పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

విశాఖపట్నం | ఆదివారం 18-2-2018

18న మోటారు కార్మికుల సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 18న ఆనందపురం కూడలిలో జరగనున్న మోటారు కార్మికుల సదస్సును జయప్రదం చేయాలని ఏపీ లారీ యాజమాన్యుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.జానకిరామిరెడ్డి ఏపీ రవాణా రంగ పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.వామనమూర్తి సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మధురెడ్డి, కె.సోమేశ్వరరావు, ఎస్.ఎర్రయ్య, కె.అప్పలనాయుడు, ఎస్.వేణు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రాబోవు ఎన్నికల్లో విజయం మనదే

వైసీపీ నగర కార్యాలయం ప్రారంభం

వైసీపీ నేత బొత్స సత్యన్నారాయణ



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న బొత్స సత్యనారాయణ

విశాఖసిటీ, న్యూస్‌లీడర్: రాబోయే సార్వత్రిక, కార్పొరేట్ ఎన్నికల్లో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగుం వేస్తుందని, పార్టీశ్రేణులంతా గెలుపే ధ్యే యంగా పనిచేయాలని వైసీపీ నేత బొత్స సత్యన్నారాయణ తెలిపారు. శనివారం మద్దిలపాలెం కృష్ణా కళాశాల రోడ్డులో వైసీపీ నగర కార్యాలయం ప్రారంభించారు. కార్యాలయ ప్రాంగణంలో



వెయ్యిమంది కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. వైసీపీ ముఖ్యనేతలకు ప్రత్యేకంగా గదులు, ఆఫీసురూం, కాన్ఫరెన్స్‌హాలు అన్నిహంగులతో నగర కార్యాలయాన్ని వైసీపీ నగర అధ్యక్షుడు మళ్ళ.విజయప్రసాద్ స్వంత స్థలంలో తన స్వంత నిధులతో తయారు చేశారు. ముఖ్యఅతిథిగా వచ్చేసిన బొత్స సత్యన్నారాయణ కార్యాలయాన్ని, ఆఫీస్‌రూంని ప్రారంభించగా తమ్మినేని సీతారాం కాన్ఫరెన్స్‌హాలు,మళ్ళ విజయప్రసాద్ రూంను ఎమ్మెల్సీ కోలగట వీరభద్ర స్వామి ,విజయసాయిరెడ్డి రూంను ఎమ్మెల్యే బూడ ముత్యాలనాయుడు, తైనాల విజయకుమార్‌కు కేటాయించిన రూంను కంబాల జోగులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దుష్ట పరిపాలనకు చరమగీతం పాడి జగన్‌మోహనరెడ్డిని గెలిపించుకోవాలన్నారు. వైసీపీ నేత గొల్ల బాబూరావు మాట్లా డుతూ విశాఖలో కార్యాలయానికి ప్రారంభానికి విచ్చేసిన పార్టీశ్రేణులకు అభినందనలు తెలిపారు. జగన్మోహనొడ్డి ప్రజాసంకల్పయాత్రలో ప్రజల నీరాజనాలు చూసి టీడీపీ వారికి చెమటలు పడుతున్నాయన్నారు. మళ్ళ.విజయప్రసాద్ అధ్యక్షతు జరిగిన ఈకార్యక్రమంలో వైసీపీనేతలు కళ్యాణి, ఉషాకిరణ్, తిప్పల.నాగిరెడ్డి, తైనాల విజయకుమార్, చంద్రమౌళీ, కుంభా.రవిబాబు, వంశీ కృష్ణ శ్రీనివాస్‌యాదవ్ కోలా గురువులు, బోని శివరామకృష్ణ, అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మా బిడ్డకు న్యాయం చేయండి

పోలీస్ స్టేషను ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రేమించి మోసపోయిన తమ అమ్మాయికి తగు న్యాయం చేకూర్చాలని బాధితురాలి తల్లిదండ్రులు శనివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే..పాతనగరం చిలకపేటకు చెందిన బొంది చినఅప్పారావు, దేవుడమ్మల కుమార్తె దేవి (19), చిలకపేటకు చెందిన చింతకాలయ అయ్యన్న అలియాస్ పార్థు (22) గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. వారి ప్రేమ కాస్త శారీరక సంబంధం వరకు దారితీసింది. దీంతో దేవి గర్భం దాల్చింది. ఈ నెల 7వ తేదీన కడుపునొప్పితో బాధపడుతున్న దేవిని ఆసుపత్రిలో చేర్చగా, ఆడపిల్ల పుట్టింది. విషయం తెలుసుకున్న అయ్యన్న అదేరోజు నగరం నుంచి పారిపోయి వేరేచోట దాగున్నాడు. దీంతో దేవి తల్లిదండ్రులు వన్‌టౌన్ పోలీసులకి ఫిర్యాదు చేశారు. అయ్యన్న కోసం గాలించిన పోలీసులు ఈ నెల 15న అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇరువర్గాలకు చెందిన పెద్దల సమక్షంలో తాను చేసిన తప్పును అయ్యన్న ఒప్పుకున్నాడు. అయితే ఈ నెల 16న మరలా తాను ఏ తప్పుచేయలేదని అనడంతో దేవి తల్లిదండ్రులు, బంధువులు పోలీసులను ఆశ్రయించారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్‌ను నమోదుచేశారు. దీంతో తమ అమ్మాయిని ప్రేమించి గర్భవతిని చేసిన అయ్యన్న దేవిని పెళ్లి చేసుకోవాలని, తమకు తగిన న్యాయం చేకూర్చాలని దేవి తల్లిదండ్రులు, బంధువులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పోలీసులను కలిశారు. ఈ సందర్భంగా దేవి తల్లిదండ్రులు మాట్లాడుతూ ముత్యాలమ్మపాలెం నుంచి చిలకపేట వచ్చేసిన చింతకాయల అయ్యన్న కుటుంబం గత కొద్ది సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నారన్నారు. తమ కుమార్తె దేవి, అయ్యన్న ప్రేమించుకున్నారని, తమ కుమార్తెను గర్భవతిని కూడా చేశారని తెలిపారు. ఈ నెల 7వ తేదీ ఉదయం అమ్మాయి పుట్టిందని తెలియగానే, అయ్యన్న పరారయ్యారని తెలిపారు. దీంతో తాము పోలీసులకు ఫిర్యాదుచేసామని, పోలీసుల ఎదుట తన తప్పును ఒప్పుకున్నాడని అన్నారు. అయితే ఇప్పుడు తనకేమీ తెలీదని అయ్యన్న అంటున్నాడని, ఇది నిజం కాదని అన్నారు. అయ్యన్న చేతిలో మోసపోయిన తమ కుమార్తెకు తగు న్యాయం చేయాలని, తమ కుమార్తెకు అయ్యన్నతో వివాహం జరిపించేలా తగుచర్యలు తీసుకోవాలని దేవి తల్లిదండ్రులు కోరారు.

పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువ..

దేవి కేసు విషయంలో వన్‌టౌన్ పోలీసుల తీరుపై విమర్శలు



నిరసన చేస్తున్న దృశ్యం

వెల్లువెత్తుతున్నాయి. గురువారం సాయంత్రమే అయ్యన్నను అదుపులోకి తీసుకున్న పోలీసులు శుక్రవారం రాత్రి 11 గంటల వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై దేవి తల్లిదండ్రులు, బంధువులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి పలుమార్లు పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరిగిన అధికారులు లేరనే నెపంతో కాలయాపన చేశారని ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నిస్తున్నారు. అంతేగాక తమ కుమార్తెకు న్యాయం చేయాలని శాంతియుతంగా పోలీసుస్టేషన్ వద్ద నిల్చుంటే, అక్కడ నుంచి తరలివెళ్లి పోవాలని పోలీసులు ఆదేశించడంపై మండిపడుతున్నారు.

సోషల్ మీడియా విభాగం ఒక వజ్రాయుధం

- పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర
- 2019 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- టీడీపీ సోషల్ మీడియా వర్క్‌షాపులో వక్తలు



వర్క్‌షాపులో మాట్లాడుతున్న వాసుపల్లి గణేష్‌కుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సోషల్ మీడియా విభాగం ఓ వజ్రాయుధం అని, తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, పార్టీ నగర అధ్యక్షుడు వాసుపల్లి గణేష్‌కుమార్ పేర్కొన్నారు. టీడీపీ సోషల్ మీడియా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరగనున్న సదస్సు నగరంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఉదయం ప్రారంభమైంది. అంతకు ముందు గుంటూరు నుంచి విచ్చేసిన బృందం ఆధ్వర్యంలో ఆర్.కె.బీచ్‌లోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సోషల్ మీడియా అత్యంత కీలకమైనదని అన్నారు. రాష్ట్రాభివృద్ధికై టీడీపీ చేపట్టిన సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా వివరించాలన్నారు. రాష్ట్రాభివృద్ధికై ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు సరైన అవగాహన లేక వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ తెలుగుదేశం అని తెలిపారు. క్రమశిక్షణ మారుపేరు టీడీపీ అని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి మరో వెయ్యిమందిని చేర్పించేలా కృషిచేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియా విభాగం ఓ వజ్రాయుధం వంటిదన్నారు. అంతా కలిసి 2019 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఫిలిప్, టీడీపీ రాష్ట్ర సోషల్ మీడియా విభాగం హెడ్ మానం బ్రహ్మయ్య, విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ వినీల్‌కుమార్, ప్రతినిధులు పొడుగుకుమార్, రాము, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి విచ్చేసిన ప్రతినిధులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణకు అవగాహన అవసరం

డాక్టర్ హిమబింధు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని ఎలిక్సిస్ లైఫ్‌సైన్సెస్ చైర్మన్ అండ్ సిఈవో డాక్టర్ హిమబిందు తెలిపారు. శనివారం ఎలిక్సిస్ లైఫ్‌సైన్సెస్ ఆధ్వర్యంలో ది గ్లోబల్ ఇన్నోవేషన్ ఫోరం 2018 పేరిట స్థానిక నోవాటెల్ హోటల్లో రీసెర్చ్‌అండ్ డెవలప్‌మెంట్‌పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాన్స ర్ వ్యాధిపై మరింత పరిశోధన, దేశ విదేశాల్లో వున్న నైపుణ్యతను తెలు సుకుని మనదేశంలో అభివృద్ధి చేసేందుకు ఈసమావేశం ఏర్పాటు చేశా మన్నారు. 17వతేదీనుంచి రెండురోజులపాటు జరిగే ఈకార్యక్రమానికి యూ ఎస్, యూకె, రష్యా, సింగపూర్ దేశాల నుంచి ఫార్మా, వైద్యులు, పారి శ్రామికవేత్తలు ప్రముఖులు హాజరయ్యారు.



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ హిమబింధు

ఎస్టీలో చేర్చే వరకు పోరాటం



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న నీలకంఠం

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: మత్స్యకారుల దీక్షను ఎవరు ఆపలేరని, తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించేవరుకు పోరాడుతామని మత్స్యకార ఎస్టీ సాధన సమితి చైర్మన్, మాజీ కార్పొరేటర్ బుద్దా నీలకంఠం అన్నారు. 22వ వార్డులో శనివారం జాలరీపేట గాంధీ విగ్రహం దరి రిలేనిరహార దీక్ష కొనసాగింది. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ గొంతమ్మ కొర్కెలు కోరడం లేదని, తమ హక్కును, ఇచ్చిన హామీను నేరవేర్చమని మాత్రమే అడుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులు ఎస్టీలో చేర్చేవిధంగా న్యాయం చేసే నిర్ణయం తీసుకుని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. జంపన్న, ఒలువేటీ తాతరావు, మూగి రాముడు, బర్రి కొండబాబు, మైలిపిల్లి లక్ష్మణరావు, చొక్కా అప్పారావు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

కౌన్సిల్ కార్యదర్శి శ్యాంప్రసాద్



మాట్లాడుతున్న శ్యాంప్రసాద్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మానవ మనుగడకు, సమాజ పురోగతికి హక్కులు ఎంతో కీలకమని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం ద్వారకానగర్ పౌం గ్రంథాలయంలో హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమకాలీన సమాజంలో వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు కూడా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయన్నారు. కొన్నేళ్లుగా జాతీయ మానవ హక్కుల సంఘం ఇటువంటి ఎన్నో కేసులను నమోదు చేసిందన్నారు. కులం, జాతి, ప్రాంతాల ఆధారంగా హక్కుల ఉల్లం ఘన జరుగుతుందన్నారు. ఇటువంటి తరుణంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. న్యాయం కోసం పోరాడటం, హక్కులను కాపాడటం హక్కుల రంగం బాధ్యతే కాదని, సేవా దృక్పథంతో కూడిన మానవతా వాదం కూ డా అవుతుందన్నారు. మానవతా దృ క్పథం కలిగిన వారంతా ఈ రంగంలో అడుగు పెట్టేందుకు ఆసక్తి చూపుతు న్నారని అన్నారు. మానవ హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా వాదించ డం, సామాజిక, రాజకీయ వ్యవస్థల్లో హక్కులు గౌరవించడాన్ని, ఆచరిం చడం, ప్రోత్సహించడం వంటి అంశా లు ఇందులో ఉంటాయన్నారు. అన్ని విధాలా హక్కులు పరిరక్షించబడాలంటే ఈరంగంలోవిభిన్న వృత్తుల వారి అవసరం ఎంతో ఉందని, అయితే మానవ హక్కుల రంగంలో పనిచేయడమంటే ఒక సవాల్ వం టిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ లీగల్ ప్రొఫెషనల్స్ ప్రతినిధి కుప్పిలి మురళీధర్, న్యాయవాది రహీమున్నీషా బేగం, తదితరులు పాల్గొన్నారు.

19న జాతీయ ప్రభుత్వ రంగ స్టీరింగ్ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింగరావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పోరాటాన్ని తీవ్రతరం చేయడానికి ఈ నెల 19న నగరంలో జాతీయ ప్రభుత్వ రంగ స్టీరింగ్ కమిటీ నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.నరసింగరావు తెలిపారు. జగదాంబ దరి సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 19వ తేదీ సాయంత్రం 5 గంటలకు రైల్వేస్టేషన్ నుండి భారీ ర్యాలీ జరుగుందని, అనంతరం జీవీయంసీ గాంధీ విగ్రహం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసామన్నారు. ఈ సమావేశానికి దేశంలోని కీలక ప్రభుత్వ రంగ ట్రేడ్ యూనియన్ నాయకులు హాజరవుతారన్నారు. స్టీల్, కోల్, ఆయిల్, పోర్ట్, బీఎస్ఎన్ఎల్, తదితర ప్రభుత్వరంగ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొంటారన్నారు. డీసీఐను వందశాతం ప్రైవేటీకరించాలని 2017లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అదేవిధంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ వాటాలను అమ్మాలని పార్లమెంట్‌లో ప్రకటించిందన్నారు. దీనిపై పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవాట్లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, విశాఖ పోర్టు యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.ఎస్.పద్మనాభరాజు పాల్గొన్నారు.

20నుంచి నిరవధిక సమ్మె

కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక అధ్యక్షుడు ఆర్‌కెఎస్వీ కుమార్



దాబాగార్డెన్స్,న్యూస్‌లీడర్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పీస్‌రేట్ విధానం రద్దు చేయాలని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యవేదిక అధ్యక్షుడు ఆర్‌కెఎస్వీ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గ్రీన్‌పార్కు దరి ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 19న ఛలో విద్యుత్ సౌద పేరుతో విజయవాడకు తరలిరావాలని జేఏసీ కార్మికులుకు పిలుపునిచ్చిందన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని నినాదాలు చేశారు. 19 వరకు ప్రభుత్వం స్పందించకపోతే 20వ తేదీనుండి నిరవధిక సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ప్రసాద్, మీటర్స్ యూనియన్ నాయకులు వి.వి. సత్యాన్నారయణ, టి. పరుశురాం, ఎస్. శ్రీహరి, రాము, రాజు, సంతోష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్‌లో బోటు దగ్ధం

రూ.30లక్షల మేరకు ఆస్థి నష్టం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని ఫిషింగ్ హార్బర్‌లో నిలిచి వున్న బోటు శనివారం దగ్ధమైంది. వేటకు వెళ్లి వచ్చిన బోటుకు ఫిషింగ్ హార్బర్‌లో మరమ్మత్తులు నిర్వహిస్తుండగా అగ్నిప్రమాదం సంభవించి బోటు పూర్తిగా దగ్ధమైంది. వాసుపల్లి పోలీసుకు చెందిన ఎం.ఎం.1133 బోటు అగ్నిప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో వెల్డింగ్ పనులు చేస్తున్న కిరణ్(22) గాయపడ్డాడు. వైద్య సేవల నిమిత్తం అతనిని కేజీహెచ్‌కు తరలించారు. వేటకు వెళ్లి శుక్రవారమే సరకుతో బోటు తీరానికి చేరుకుందని బోటు ఓనర్ వాసుపల్లి పోలీసు తెలిపారు. సరుకును అంతా బోటు నుంచి దించేసామని, మరో రెండు రోజుల్లో వేటకు బయలు దేరి వెళ్లాల్సి ఉందన్నారు. బోటుకు చిన్న, చిన్న మరమ్మత్తులు చేపట్టామన్నారు. వెల్డింగ్ పనులు చేపడుతుండగా బోటులో అగ్నిప్రమాదం సంభవిం చిందన్నారు. బోటులో 1500 లీటర్ల డీజిల్ ఉందని దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి, బోటు పూర్తిగా ధ్వంసమైందన్నారు. సుమారు 30 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు. సకాలంలో అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చి, మంటలు ఆర్పడంతో పెనుప్రమాదం తప్పింది. ఒక ద్విచక్ర వాహనం కూడా దగ్ధమైంది.

ఆకట్టుకున్న బధిరుల క్రీడా పోటీలు

దాబాగార్డెన్స్, న్యూస్‌లీడర్: విభిన్నప్రతిభావంతులైన డెఫ్‌అండ్ డమ్ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వారిలో నూతన ప్రోత్సాహాన్ని అందించే దిశగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగతుందని డెఫ్ ఎనేబిలిడ్ ఫౌండేషన్ డైరక్టర్ హరిహరణ్ కుమార్ తెలిపారు. శనవారం ఉదయం పోర్టుకళావాణి ప్రాంగణంలో ఔట్‌డోర్ గేమ్స్, ప్రోత్సాహిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ 2009లో తమ సంస్థను హైదారాబాద్‌లో ప్రారంభించడం జరిగిందని, నేడు వివిధ రాష్ట్రాలో విస్తరించుకుని దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 12 క్రీడా పోటీలకు సంబంధించి 5 పాఠశాలలనుండి 200 మంది పిల్లలు పాల్గొన్నారన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. మొట్టమొదటి ఈ కార్యక్రమం విశాఖలో జరుగుతుందన్నారు. తమ సంస్థలో పనిచేస్తున్నవారందరూ డెఫ్ అండ్ డమ్ వారు కావడం విశేషమన్నారు. ఎక్కువ నిరుత్సాహంతో వున్న విభిన్నప్రతిభ వంతులను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ సుందర్‌రాజు, కోశాధికారి నాగరాజు, కో ఆర్డినేటర్ విజయ్‌కుమార్, ఇంటర్నేషనల్ స్పోర్ట్ మెన్ బి. శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి ప్రథమ స్థానమే లక్ష్యం : ఆడారి

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: జాతీయస్థాయిలో గత సంవత్సరం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో దేశవ్యాప్త నగరాలలో విశాఖకు మూడవ స్థానం వచ్చిందని ఈ సంవత్సరం ప్రథమస్థానం సాధించడమే తమ లక్ష్యమని బీ జేవైఎం జాతీయకార్యవర్గ సభ్యుడు ఆడారి.కిషోర్‌కుమార్ తెలిపారు. శని వారం జెడ్పీ సమావేశమందిరంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలలు, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 368 రోజులుగా నిర్విరా మం గా ఢిల్లీ, జమ్ముకాశ్మీర్, కేరళ, ఒడిస్సా, తెలంగాణ వంటి రాష్ట్రాలతో పాటు ఏపీలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో వున్న 100 కోట్ల మంది జనాభా ప్రతిరోజు గనిముషాలు స్వచ్ఛభారత్‌లో పా ల్గొంటే నెల రోజుల్లో దేశమంతా పరిశుభ్రమవుతోందన్నారు. స్వచ్ఛ భారత్ లో పాల్గొన్న 20 సంస్థలకు సర్టిఫికెట్ లు ఇచ్చి గౌరవించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈవో జయప్రకాష్‌నారాయణ, టీడీపీ నాయకుడు లాలం భాస్క రరావు తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిరఋతువు ఫాల్గుణ మాసం శుక్లపక్షం

శు.తదియ (మర్నాడు సూ.ఉ.ముందు) తె.5:17 వరకు
పూర్వాభాద్ర మ.12:36 వరకు
వర్జ్యం రా. 10:32 నుండి 12:12 వరకు
దు.ము: సా. 4-16 నుండి 5-13 వరకు
రా.కా: సా. 4-22 నుండి 5-59 వరకు

కాషాయ పన్నాగం

త్రిపుర.. దేశంలోనే అతి చిన్న రాష్ట్రం. కానీ అక్కడ చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు నేడు దేశం దృష్టిని పెద్ద ఎత్తున ఆకర్షిస్తున్నాయి. త్రిపుర అనగానే సహజంగా అందరికీ రెండు విషయాలు గుర్తుకొస్తాయి. ఒకటి స్వచ్ఛతకు, త్యాగనిరతికి, సుపరిపాలనకు మారుపేరైన వామపక్ష ప్రభుత్వం. రెండూ నిజాయితీకి నిరాడంబరతకూ నిలువెత్తు రూపమైన నిరుపేద ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్. అటువంటి చోట అధికారం కోసం బీజేపీ కనీ వినీ ఎరుగని రీతిలో కుయుక్తులు పన్నుతోంది. అనైతిక, అవకాశవాద చర్యలకు పూనుకొంటున్నది. తమ పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా మొదలు అగ్రనేతలందరినీ త్రిపురకు పరుగులు పెట్టిస్తోంది. ప్రధాని మోడీ తన మంత్రాంగణంతో పాటు స్వయంగా ఎన్నికల సమీకరణల్లో ప్రత్యక్ష జోక్యం చేసుకుంటున్నారు విలువలకు తిలోదకాలిస్తూ.. 60 అసెంబ్లీ స్థానాలు, 2 పార్లమెంటు స్థానాలు మాత్రమే ఉన్న అతి చిన్న రాష్ట్రాన్ని కైవసం చేసుకోవడానికి బీజేపీ కేంద్రీకరించడానికి కారణమేమిటి..!? ఇది యావత్ దేశాన్ని ఆలోచింపజేస్తున్న ప్రశ్న..! నలభై ఏండ్ల క్రితం త్రిపురలో శాంతిభద్రతలు పెద్ద సమస్య. విద్య, వైద్యం అక్కడి ప్రజలకు చాలా అరుదైన విషయాలు. పేదరికం, నిరుద్యోగానికి తోడు తీవ్రమైన హింస అక్కడ అభివృద్ధికి అవరోధాలు.. అటువంటి రాష్ట్రం నేడు దేశంలో ఒక ఆదర్శమైన ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థను నిర్మించుకోగలిగిందంటే, స్వచ్ఛమైన పరిపాలనతో దేశ రాజకీయాలకు దిక్సూచిగా నిలిచిందంటే అది ముమ్మాటికీ అక్కడి వామపక్ష ప్రభుత్వం సాధించిన విషయమేనన్నది ఎవరూ కాదనలేని సత్యం. నేడు దేశంలో ఏ అవినీతి మరక అంటని ప్రభుత్వమేదైనా ఉం దంటే అది త్రిపుర వామపక్ష ప్రభుత్వమేననడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. కనుకనే రెండున్నర దశాబ్దాలుగా తిరుగులేని ప్రజాభిమానంతో వామపక్ష ప్రభుత్వం అప్రతిహత విజయాలతో కొనసాగుతోంది. ఇదే కాషాయ కూటమికి కంటగింపుగా ఉంది. ఒక రాజకీయ పార్టీగా త్రిపుర ఎన్నికల్లో పాల్గొనే బీజేపీ హక్కును ఎవరూ కాదనలేరు. అది ఎన్నికల్లో గెలవాలనుకోవడమూ తప్పుకాదు. అందుకు అనైతిక, అవకాశవాద, అద్దదారులను ఎంచుకోవడమే విచారకరం. అసాంఘిక శక్తులతో సైతం చేతులు కలపడం విషాదకరం. కేంద్రంలో అధికారంలో ఉన్న ఓ జాతీయపార్టీ, దేశ ఐక్యతకు, సమగ్రతకు తాము ఛాంపియన్లమని ప్రచారం చేసుకుంటున్న పార్టీ, పలు తీవ్రవాద సంస్థలతో సంబంధాలున్న ఒక వేర్పాటువాద సంస్థతో పొత్తు పెట్టుకోవడం అనైతికం, అవకాశవాదం కాక మరేమిటి..!? బీజేపీ పొత్తు పెట్టుకున్న "ఇండిజెనస్ పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఐపీఎఫ్‌టీ)" ఎన్ఎల్ఎఫ్‌టీ అనే ఒక తీవ్రవాద సంస్థ ద్వారా స్థాపించబడింది. దేశ సరిహద్దు వెలుపల కూడా ఈ సంస్థకు శిబిరాలున్నాయి. ఐఎస్ఐ, సీఐఏలతో కూడా సంబంధాలున్నాయి. అది త్రిపుర విభజనకు హింసాకాండకు పాల్పడుతున్నది. ఇవన్నీ కేంద్రానికి తెలియని విషయాలని అనుకోలేం. అటువంటి సంస్థతో బీజేపీ ఎన్నికల పొత్తు కుదుర్చుకోవడం దేశ భద్రతకు ముప్పుకాదా..? బీజేపీ మార్కు దేశభక్తికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి..!? ఇక బీజేపీ అభ్యర్థుల్లో ఎక్కువ భాగం మిలియనీర్లు, పలు క్రిమినల్ కేసుల్లో నేరస్తులు. ఇది గెలుపు కోసం ఏ అడ్డదారులు తొక్కడానికైనా వెనుకాడని బీజేపీ తీరుకు మరో నిదర్శనం. ఇంతటి నీచానికి ఒడిగడుతూ తిరిగి వామపక్షాలపై అసత్య ప్రచారానికి, అడ్డగోలు విమర్శలకు దిగడం వీరికే చెల్లింది. సరిగ్గా మూడునెలల క్రితమే ప్రతికూలతలను సైతం సవాలుగా తీసుకుని పురోగమిస్తున్నదని త్రిపుర ప్రభుత్వాన్ని ప్రశంసించిన కేంద్రం... నేడు తీరా ఎన్నికల ముందు వామపక్షాల సారథ్యంలో త్రిపుర తీవ్ర వెనుకబాటుకు గురైందని విమర్శించడం అవకాశవాదం. ఒకరకంగా ఖాళీ ఖజానాతో త్రిపురలో తన ప్రస్థానాన్ని ప్రారంభించింది మాణిక్‌సర్కార్ ప్రభుత్వం. అనేక పరిమితులను, ప్రతికూలతలను అధిగమించి పురోగమిం చింది. కానీ అది కాంగ్రెస్ అయినా, బీజేపీ అయినా కేంద్రంలో ఎవరున్నా త్రిపురకు చేసింది సహాయ నిరాకరణే..! కనీసం అన్ని రాష్ట్రాలతో సమానంగా చూసినా త్రిపుర మరింత పురోగతి సాధించి ఉండేది. కానీ ఈ విషయాన్ని మరుగున పెట్టి లెఫ్ట్ పాలన వల్లే రాష్ట్రం వెనుకబడిందనీ, మాణిక్యాన్ని మార్చి మరో వజ్రాన్ని ఎంచుకోవాలని తన స్థాయిని మరిచి చవకబారు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్న ప్రధాని మోడీ, గడిచిన రెండేండ్లుగా త్రిపురకు నిధులెందుకు నిలిపేశారో చెప్పగలరా..? రాజకీయ విధాన ప్రాతిపదికను వదిలేసి, వ్యక్తిగత విమర్శలకు దిగడం ద్వారా ప్రధాని ప్రజలముందు తనను తాను బలహీన పరుచుకోగా, ఇది వ్యక్తుల మధ్య యుద్ధం కాదనీ, ప్రధాని వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేసి వారిని రాజకీయంగానే ఎదుర్కొంటామని చెప్పడం ద్వారా మాణిక్ సర్కార్ ప్రజల ముందు మరింత ఉన్నతంగా నిలిచారు. సాధారణ ప్రజలకు వ్యతిరేకమైన ఏ ఒక్క చర్యకూ పాల్పడని తమ ప్రభుత్వానికి ఆ ప్రజాబలమే మరోసారి విజయాన్నిస్తుందని లెఫ్ట్ భావిస్తుండగా, దానిని రాజకీయంగా ఎదుర్కోలేక అడ్డదారుల్లోనైనా అధికారాన్ని కైవసం చేసుకుని తీరాలని తద్వారా ఓ ప్రత్యామ్నాయాన్ని రూపుమాపాలని కాషాయకూటమి పన్నాగం.

ఏకాభిప్రాయంతోనే పరిష్కారం సాధ్యం

ఒక వ్యక్తి జీవితకాలంలో అతని కేసుకు సంపూర్ణ పరిష్కారం లభించకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉంటుంది. ఇప్పుడు మన దేశంలో దాదాపు అలాంటి పరిస్థితే నెలకొని ఉంది. కోర్టుల పట్ల ప్రజలకు ఎంత విశ్వాసం ఉందో అంత అవిశ్వాసం కూడా ఉంది.

మన దేశంలో హైకోర్టుల విచారణలో ఉన్న కేసుల సంఖ్య 4.2 మిలియన్ కేసులు. ఇందులో 49 శాతం కేసులు ఐదు సంవత్సరాలు దాటినవి. కేసుల సంఖ్య పెరుగడం ఒక కారణం అయితే తగు సంఖ్యలో న్యాయమూర్తులు లేకపోవడం మరో కారణం. కోర్టు కేసులు పెండింగ్ ఉండటం వల్ల దేశ ఆర్థిక పరిస్థితికి ఎంత నష్టమో ఓ వ్యక్తికి అంతకన్నా ఎక్కువ నష్టం. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని పరిస్థితి అదుపు తప్పకుండా చూడాల్సిన బాధ్యత కొలిజీయమ్ మీదా ప్రభుత్వాల మీదా ఉన్నది.

కేసుల పరిష్కారంలో జరుగుతున్న జాప్యానికి కారణాలెన్నో. ప్రొసీజర్లలో ఉన్న లొసుగులు, వాయిదాలు ఒక కారణమైతే, న్యాయమూర్తుల నియామకం జరుపకపోవడం మరో కారణం. కింది కోర్టుల్లో 5925 న్యాయమూర్తుల పదవులు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర న్యాయ శాఖా సహాయ మంత్రి పీపీ చౌదరి పార్లమెంట్‌లో ఈ విషయాన్ని తెలియజేశారు. సరైన అభ్యర్థులు దొరుకకపోవ డం, కొన్ని నియామకాలు కోర్టు కేసుల్లో చిక్కుకొనిపోవడం లాంటి కారణాల వల్ల కేసుల విచారణల్లో ఆలస్యం జరుగుతుందని ఈ నియామకా లు పూర్తిగా హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన అంశాలను కూడా ఆయన పార్లమెంట్‌కు వివరించారు. నిజమే. కానీ హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోనివి. ఆ న్యాయమూర్తుల నియామకాలు కూడా నత్తనడక నడుస్తున్నాయి.

దేశవ్యాప్తంగా మంజూరు అయిన హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 1079. అందులో 403 పదవులు ఖాళీగా ఉన్నాయి. సుప్రీంకోర్టులో 31 న్యాయమూర్తులకుగాను 25 మంది న్యాయమూర్తులే ఉన్నారు. ఈ ఖాళీలను ఎందుకు పూరించలేదో తెలియదు.



న్యాయమూర్తులు తక్కువగా ఉండి కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పుడు కేసుల పరిష్కారంలో గుణాత్మకత (క్వాలిటీ) తగ్గిపోతుంది. న్యాయమూర్తుల మీద ఒత్తిడి పెరుగుతుంది. న్యాయమూర్తుల మీద కూడా క్లయింట్ల నుంచి విపరీతమైన ఒత్తిడి ఉంటుంది.


తమ హైకోర్టుల్లో న్యాయమూర్తులను నియమించండి అంటూ న్యాయవాదులు రోడ్లమీదికి వచ్చే పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు కొలీజియమ్ ఈ పరిస్థితికి బాధ్యత వహించాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం కారణమా, సుప్రీంకోర్టు కారణమా? రెండింటి మధ్య ఏర్పాటు కావాల్సిన మెమోరాండమ్ కారణమా అన్నది సామాన్య లిటిగెంట్‌కు సంబంధంలేని అంశం. ఈ ఖాళీలకు నిరసనగా మొన్న కర్ణాటక న్యాయవాదులు నిరాహారదీక్ష చేశారు. సీనియర్ న్యాయవాదులు కూడా ఈ నిరాహా రదీక్షలో పాల్గొన్నారు. చివరికి ప్రభుత్వం ఐదుగురు న్యాయమూర్తులను కర్ణాటక హైకోర్టుకు నియమించింది. ఈ పరిస్థితి చూసి ఇప్పుడు ఒడిషా న్యాయవాదులు కూడా సమ్మె చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఓ వారం రోజుల పాటూ మధ్యాహ్నం రెండు గంటల నుంచి సమ్మె చేయడానికి నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 16, 19వ తేదీల్లో మళ్లీ సమావేశం ఏర్పరిచి భవిష్యత్ కార్యచరణను నిర్ణయిస్తామని కూడా న్యాయవాదులు మీడియాతో చెబుతున్నారు.

మన హైకోర్టులో హైకోర్టు న్యాయమూర్తుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఆ ఖాళీల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు కన్పించ డం లేదు. జిల్లా న్యాయమూర్తుల నుంచి హైకోర్టు న్యాయమూర్తులను నియమించే ప్రక్రియ పూర్తిగా స్తంభించి పోయింది. దిగువకోర్టు న్యాయమూర్తుల విభజన జరుగులేదని అందుకని ఈ ప్రక్రియ ముందుకు జరుగడం లేదని కూడా కొంతమంది అంటున్నారు. అయితే ఇందులో ఎలాంటి హేతుబద్ధత కన్పించడం లేదు. ఎందుకంటే రాష్ట్ర విభజన జరిగిన తర్వాత జిల్లా న్యాయమూర్తుల నుంచి ఇద్దరు న్యాయమూర్తులకు పదోన్నతి కల్పించారు. అందులో ఈ జూనియర్ న్యాయమూర్తి కూడా ఉన్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మరో కారణాన్ని కూడా కొంతమంది న్యాయవాదులు అంటున్నారు. మన హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిని నియమించకపోవడం అన్నది ప్రధాన కారణమని ఆ న్యాయవాదులు అంటున్నమాట. ఈ మాటలో కూడా హేతుబద్ధత కన్పించడం లేదు. ఎందుకంటే ఇటీవలనే కొంతమంది న్యాయవాదుల కు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి లభించింది.

మన హైకోర్టుకు శాశ్వత ప్రధాన న్యాయమూర్తి లేకుండా దాదాపు రెండున్నర సంవత్సరాలు దాటింది. శాశ్వత ప్రధాన న్యాయమూర్తిని నియమించాలని ఆదేశించాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది మన హైకోర్టులో ఓ ప్రజాహిత కేసును దాఖలు చేశారు. హైకోర్టు ఈ కేసును స్వీకరించలేదు. ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు స్పెషల్ లీగ్ పిటిషన్‌ను దాఖలు చేసినట్టు వార్తలు కన్పించాయి. అది ఏ దశలో ఉన్న దో తెలియదు. ఈ పరిస్థితి ఇలా ఉండగా న్యాయమూర్తి ఛత్తీస్‌గఢ్ ప్రధా న న్యాయమూర్తిగా వున్న టి.బి.ఎన్.రాధాకృష్ణన్‌ను మన హైకోర్టు శాశ్వ త ప్రధాన న్యాయమూర్తిగా నియమిస్తారన్న వార్తలు వెలువడ్డాయి. ఈ వారంలో ఆ ప్రక్రియ తుదిరూపం దాల్చవచ్చని అంటున్నారు. ఏమైనా రెండు రాష్ట్రాలకు కలిపి ఉన్న కామన్ హైకోర్టుకు శాశ్వత ప్రధాన న్యాయమూర్తి రెండున్నర సంవత్సరాలుగా లేకపోవడం ఎంతవరకు సమంజసమో న్యాయకోవిదులు, న్యాయవాదులు, పాలకులు, రాజకీయ నాయకులు ఆలోచించాలి.

న్యాయమూర్తుల కోసం, ప్రధాన న్యాయమూర్తుల కోసం ప్రజాహిత కేసులను, సమ్మెలను న్యాయవాదులు చేస్తూపోతే న్యాయవ్యవస్థ విచ్ఛి న్నం కావడమే కాదు, విశ్వసనీయత కూడా కోల్పోయే అవకాశం ఉంది. ప్రభుత్వం అందిస్తున్న సమాచారం ప్రకారం 24 హైకోర్టుల్లో 37 శాతం ఖాళీలున్నాయి. 13 హైకోర్టులు సిఫారసు చేసిన 120 ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. అవి ప్రభుత్వం దగ్గర సుప్రీంకోర్టు కొలీజియమ్ దగ్గర పెండింగ్‌లో ఉన్నాయి. 280 వరకు ఇంకా ఖాళీగా ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల పదవులకు హైకోర్టు సిఫారసు చేయాల్సి ఉన్న ది. ఈ నియామకాల్లో ప్రభుత్వం ఆధిక్యత ఉండాలో, కొలీజియమ్ ఆధిక్యత ఉండాలాసన్నది కక్షిదారుడికి సంబంధించిన అంశం కాదు. అందుకని ఈ రెండు వ్యవస్థలు ఒక ఏకాభిప్రాయానికి వచ్చి ఈ సమస్యను అధిగమించాలని సామాన్యుడు కోరుకుంటున్నాడు.

బుద్ధుడు సందేశాలు



ధనాపేక్ష మితిమీర కూడదు

నిర్వాణ సాధ నలో ప్రపంచానికి మార్గం చూపాడు, " అని మీ గురించి చెప్పారు. ఏది న్యాయమో, ధర్మమో, నా తోటివారికి శ్రేయస్కరమో, అది చేయాలని నా హృదయం ఆత్రుత పడుతున్నది. మీరు అనుమతిస్తే ఒక్కటి అడుగుతాను- నేను నా సంపదను, ఇంటిని, వ్యాపారాలను వదిలివేసి ఆధ్యాత్మిక ఆనందం కోసం మీలా దేశ సంచారిని, సన్యాసిని కావాలా? చెప్పండి".

బుద్ధుడు అనాథ పిండకుని సందేహానికి ఇలా సమాధానం చెప్పాడు: "ఆర్య అష్టాంగ మార్గాన్ని అనుసరించే ఎవరైనా ఆధ్యాత్మిక జీవనానందం పొందవచ్చు. ధనాపేక్ష మితిమీరితే హృదయం విషభరితమవుతుంది. అలా సిరి సంపదలపై మమకారం పెంచుకొన్న వాడు వాటిని త్యజించడమే మంచిది. ధనమున్నా దానిపై మక్కువ పెంచుకోక, దాన్ని సక్రమంగా వినియగించేవాడు తోటి వారికి మేలు చేసిన వాడవుతాడు. జీవితం, ధనం, అధికారం స్వతహాగా చెడ్డవి కావు. మనుష్యులను తమకు బానిసలుగా మార్చవు. కాని జీవితాన్ని, ధనాన్ని, అధికారాన్ని అతిగా అభిమానించేవారు వాటికి దాసులవుతారు. పనిపాటు లేకకుండా విశ్రాంతిగా జీవించవచ్చుననే భావంతో సన్యసించిన వాడు సాధించేదేమీ ఉండదు. ఎందుకంటే సోమరిపోతు జీవితం హేయమైనది. శక్తి, ఉత్సాహం లేకుండా జీవించడం గర్హించదగినది.

'అంతరాత్మ ప్రబోధం ఉంటే తప్ప ఎవరూ ప్రపంచాన్ని త్యజించనక్కరలేదు. దేశ సంచారి కానక్కరలేదు. తథాగతుడు, బోధించే ధర్మం ఏమంటే- అహంకారం కల్పించే మాయాజాలం నుంచి విముక్తిని పొందండి; అంతరంగాన్ని పరిశుద్ధ చేసుకోండి; సుఖాల కోసం వెంపరలాడవద్దు, ధర్మబద్ధంగా జీవించండి. ఇదిప్రతి మానవుని కర్తవ్యం. మనుష్యులు ఏది చేసినా -కళాకారులుగా, వ్యాపారులుగా, రాజ్యాధికారులుగా ప్రపంచం తో సంబంధం పెట్టుకొన్నా సరే, లేక ప్రపంచాన్ని త్యజించి, ధ్యానంలో ధర్మసాధనలో, జీవితం గడిపినా సరే, మీ హృదయాన్ని సంపూర్ణంగా ఆ పనికి అంకితం చేయండి. కౌశలంతోను, ఉత్సాహంతోను కర్తవ్యాన్ని నెరవేర్చండి.

నీళ్లలో పుట్టి పెరిగినా పద్మానికి నీరెలా అంటదో అలా జీవిత కాక, సత్య ధర్మాల బాటలో జీవిస్తే శాంతి, సుఖం, ఆనందం తప్పక లభ్యమవుతాయి. బుద్ధ భగవానుని ఉపదేశా మృతాన్ని ఆస్వాదించి అనాథ పిండకుని మనస్సు ఆనందంతో పొంగి పోయింది. "ప్రభో! కోసల రాజధాని శ్రావస్తిలో నేను నివసిస్తున్నాను.

దిన ఫలాలు

ఆదివారం -18-2-2018

మేషం: ఆర్థికపరిస్థితి నిరాశాజనకంగా ఉంటుంది. రుణ ప్రయత్నాలు తప్పవు. జీవితభాగస్వామి నుంచి ధన, వస్తు లాభాలు పొందుతారు. వివాగాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం.

వృషభం: నూతన మిత్రులు పరిచయమవుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలు లాభ సాటిగా సాగుతాయి. సన్నిహితుల నుంచి విలువైన సమాచారం.

మిథునం: బంధువుల నుంచి ఎదురైన ఒత్తిడులు తొలగిపోతాయి. చేపట్టిన పనులు నెమ్మదిగా సాగుతాయి. అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

కర్కాటకం: అనుకోని ఆహ్వానాలను అందుకుంటారు. దీర్ఘకాలిక రుణాల నుంచి విముక్తి లభించడంతో ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

సింహం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. విలువైన వస్తువులు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. కొత్తపనులకు శ్రీకారం చుడతారు.

కన్య: మిత్రుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. భూవివాదాలు పరిష్కారం కావడంతో నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనయోగం ఉంది.

తుల: ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ముఖ్యమైన పనులలో జాప్యం.

వృశ్చికం: బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. దూరప్రాంతాల నుంచి అందిన ఓ వార్త సంతోషాన్ని కలిగిస్తుంది. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

ధనస్సు: భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు అనుకూలిస్తాయి. పాతమిత్రుల నుంచి కీలక సమాచారం అందుకుంటారు.

మకరం: కుటుంబసభ్యులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. ఉద్యోగులకు స్వల్ప మార్పులు ఉంటాయి. వివాదాలకు దూరంగా ఉండటం ఉత్తమం. ధనలాభం ఉంది.

కుంభం: చేపట్టిన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా పూర్తిచేస్తారు. శ్రమ అధికమవుతుంది. బంధువుల నుంచి అందిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

మీనం: దీర్ఘకాలిక సమస్యల నుంచి ఉపశమనం లభించడంతో ఊరట చెందుతారు. సోదరుల నుంచి ధనలాభం పొందుతారు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

ఆరోగ్యం



బ్లాక్ హెడ్స్‌ను సులభంగా తగ్గించే ఎఫెక్టివ్ టిప్స్..!

ముఖం మీద అక్కడక్కడా కనిపించే చిన్న చిన్న నల్లని మచ్చలనే బ్లాక్ హెడ్స్ అంటారు. ఇవి వస్తే ముఖం చూడడానికి ఏమాత్రం అందంగా కనిపించదు. దీంతో బ్లాక్ హెడ్స్ రాగానే ఎవరైనా ఆందోళనకు గురవుతుంటారు. అయితే కింద ఇచ్చిన పలు టిప్స్‌ను పాటిస్తే బ్లాక్ హెడ్స్‌ను సులభంగా తొలగించుకోవచ్చు. ఆ టిప్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. కొద్దిగా బేకింగ్ సోడాను తీసుకుని దాన్ని కొంత నీటిలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. అనంతరం ఈ పేస్ట్‌ను బ్లాక్ హెడ్స్ ఉన్న ప్రాంతంలో రాసి అది పొడిగా మారాక నీటితో కడిగేయాలి. వారంలో ఇలా రెండు సార్లు చేస్తే బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి బయట పడవచ్చు.

2. ఒక టీస్పూన్ దాల్చిన చెక్క పొడి, ఒక భాగం తేనెలను మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని బ్లాక్ హెడ్స్ ఉన్న ప్రదేశంలో రాయాలి. అనంతరం పొడిగా మారాక క్లీన్సర్‌తో శుభ్రం చేసి మాయిశ్చరైజర్‌ను అప్లై చేయాలి. దీంతో కూడా బ్లాక్ హెడ్స్ పోతాయి.

3. డిస్టిల్డ్ నీటిలో ఓట్ మీల్ పౌడర్‌ను బాగా కలిపి మిక్స్ చేసి ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్న ప్రదేశంలో రాయాలి. అనంతరం చర్మం డ్రై అయ్యాక గోరు వెచ్చని నీటితో శుభ్రం చేయాలి.

4. కొంత నిమ్మరసం తీసుకుని అందులో కాటన్ బాల్స్‌ను ముంచి బ్లాక్ హెడ్స్ ఉన్న ప్రాంతంలో రాయాలి. కొంత సేపు ఆగాక గోరు వెచ్చని నీటితో ముఖం కడిగేయాలి.

5. బ్లాక్‌హెడ్స్‌ను తొలగించడంలో గ్రీన్ టీ కూడా బాగానే ఉపయోగపడుతుంది. కొద్దిగా నీటిని తీసుకుని బాగా మరిగించి అందులో కొంచెం గ్రీన్ టీ పొడి వేయాలి. 2 నిమిషాలు ఆగాక వచ్చే మిశ్రమాన్ని వడకట్టి అందులో కాటన్ పాడ్స్ ముంచి బ్లాక్ హెడ్స్ మీద మర్దనా చేయాలి. పొడిగా అయ్యాక చల్లని నీటితో ముఖం కడిగేసుకుని మాయిశ్చరైజర్‌ను అప్లై చేయాలి.

చరిత్రలో ఫిబ్రవరి 18



1486 : రాధాకృష్ణ సాంప్రదాయాన్ని పరాకాష్టకు తీసుకువెళ్లిన ఒక మహా భక్తుడు చైతన్య మహాప్రభు జననం (మ.1534).

1564 : ఇటలీ కి చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు, శిల్పి, కవి, మరియు ఇంజనీరు మైఖేలాంజెలో మరణం (జ.1475).

1745 : బ్యాటరీ ని ఆవిష్కరించిన ఇటలీ శాస్త్రవేత్త అలెస్సాండ్రో వోల్టా జననం (మ.1827).

1939 : భారతీయ సంఘసంస్కర్త భాగ్యరెడ్డివర్మ మరణం (జ.1888).

1994 : భారతీయ నృత్యకారుడు, నటుడు మరియు నృత్య దర్శకుడు గోపీకృష్ణ మరణం (జ.1933).

2015 : తెలుగు సినిమా నటుడు, ప్రముఖ నిర్మాత మరియు భారత పార్లమెంటు మాజీ సభ్యుడు దగ్గుబాటి రామానాయుడు మరణం (జ.1936).

1836 : ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రామకృష్ణ పరమ హంస జననం (జ.1886). శ్రీ రామకృష్ణ పరమహంస, (పుట్టినప్పుడు పేరు గదా ధర్ ఛటోపాధ్యాయ) (ఫిబ్రవరి 18, 1836 – ఆగష్టు 16, 1886) ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి. 19 వ శతాబ్దపు "బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవనం"లో ఈయన ప్రభావము చాలా ఉంది. భారతదేశములో మతగురువుల బోధనలకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చి, తేదీలు మరియు ఇతర విషయాలకు తక్కువ ప్రాముఖ్యతను ఇస్తారు. కాని రామ కృష్ణుని జీవితము లోని చాలా విషయములకు ఎన్నో ఆధారములు ఉన్నాయి. చాలా మంది రామ కృష్ణుని శిష్యులు ఉన్నత విద్యావంతులు, ఆధారములు దొరకనిదే విషయములు ప్రకటించకుండా ఉండడము దీనికి కారణము. అతని శిష్యుడు స్వామీ శారదానంద రామకృష్ణుని చుట్టూ పెరుగుతూ అతని జీవితచరిత్రను చాలా మటుకు రచించాడు. రామ కృష్ణులకు తల్లిదండ్రులు పెట్టిన పేరు గదాధరుడు. గదాధర్ క్రీ.శ 1836, ఫిబ్రవరి 18 న పశ్చిమ బెంగాల్ లోని హుగ్లీ జిల్లాలోని కామార్పుకూర్ అనే కుగ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు క్షుదీరామ్, చంద్రమ దేవి. వీరు చాలా పేదబ్రాహ్మణులైనప్పటికీ ధార్మికులు. గదాధరుడు అందగాడు, బాల్యం నుండే ఇతనికి లలితకళలు, చిత్రలేఖనములో గల ప్రవేశము వలన వారి గ్రామములో ఇతనికి మంచిపేరు ఉండేది. అయితే చదువు మీద కానీ, ధన సంపాదన మీద కానీ ఆసక్తి చూపించేవాడు కాదు. ప్రకృతిని ప్రేమిస్తూ, గ్రామము బైట పండ్ల తోటలలో స్నేహితులతో కలసి సమయాన్ని గడిపేవాడు. దానివలన చదువు అబ్బలేదు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ఉదారు లగు కొందరు సర్వ మత సామరస్యము చేసి ఒకే మతముగా చేయచూచినను అది మరియొక మతమై మత సంఖ్య పెచ్చుగుచున్నది కాని, ఏకత్వమును పొందుటలేదు. మరియు రాను రాను కాలము నాస్తిక మతమునకు దోహదమును చేయుచున్నది. ఇటుల భారతదేశములోని బహువిధములగు మతముల వారు ఆస్తికులు, నాస్తికులు కూడా ఫలార్థులై శ్రీ స్వామి వారిని ద్వేషించక ప్రార్థించి ఫలసిద్ధిని బడసి శ్రీవారి సన్నిధానమునకు కుటుంబములతో వచ్చి ప్రార్థనలను చెల్లించి దర్శించి తీర్థ ప్రసాదములను స్వీకరించి, ఆస్తికులై, ఆస్తికాగ్రేసరులై ఆనందపడుచూ వెళ్లుచున్నారు.

విశేషమేమనగా – శ్రీవేంకటేశ్వరస్వామి వారు పరతత్వమైన శ్రియఃపతి యొక్క అర్చావతారమై చేతనుల సుజ్జీవింపచేయ శ్రీ వేంకటాద్రియందు వేంచేసియుండిరి.

శ్రీవారిని దర్శించుచు, మతాభినివేశపరులగు తత్తద్దేవతోపా సకులు స్వోపాస్య దేవతా గౌరవమును, స్వాత్మ గౌరవమును కాంక్షించుచూ భేదాభిప్రాయపడుచున్నారు.

కొందరు ఫాలముననేత్రము లేకున్నను సువర్ణ నాగాభరణములు ధరించియున్నాడు. వేంకటేశ్వర: అని ఈశ్వర శబ్దముచేత వ్యవహరింపబడుచున్నాడు. అందుచే శివుడు అని అభిప్రాయపడుచున్నారు.

కొందరు నాలుగు ముఖములు లేకున్నను, పద్మ పీఠమునయున్నాడు గాన, పద్మాసనుడగు బ్రహ్మయుని అభిప్రాయపడుచున్నారు.

కొందరు శరీర సంనివేశమును చూచుచున్నను శుక్రవారమునాడు అభిషేకము జరుగుచున్నదిగాన, దేవి అని అభిప్రాయపడుచున్నారు.

కొందరు "నామైకదేశే నామగ్రహణం అను న్యాయము చేత భీమసునుని, భీముడు అనియు, సత్యభామను భామ అనియు, వ్యవహరించుచున్నట్లు కుమారస్వామి పుష్కరిణిని స్వామి పుష్కరిణి అని వ్యవహరించుచున్నారు గాన, కుమారస్వామి పుష్కరిణీ తీరమందుగల స్వామి కుమారస్వామి అని అభిప్రాయపడుచున్నారు.

కొందరు శ్రీ స్వామివారు నివసించియున్న గ్రామము

తిరుమల తిరుపతిగా మారింది



పేరు తిరుపతి అని కాదు, త్రిపతి అని పేరు. చాలా కాలముగా ప్రజల నోటపడి వాడుకలో తిరుపతిగా మారినది. ఆనాడు త్రిపతి అను స్వామివారి పేరును గ్రామమునకు పెట్టియుండవచ్చును. లేక దేవుని పేరే గ్రామమునకు వాడుకలో రావచ్చును.

త్రిపతి అనగా త్రయాణాం బ్రహ్మ విష్ణు రుద్రాణాం పతి: అను వ్యుత్పత్తిచేత బ్రహ్మ విష్ణు రుద్రులకు ప్రభువైనవాడు అని అర్థము వచ్చుచున్నది. అందుచే శ్రీ వేంకటేశ్వరస్వామి వారు బ్రహ్మకానేరడు. విష్ణువు కానేరడు. రుద్రుడు కానేరడు త్రిమూర్తులకు అతీతుడు, త్రిమూర్తులకు ప్రభువు అని అభిప్రాయపడుచున్నారు.

ఇటుల పలువురు పలువిధములుగా నిగ్రహానుగ్రహ సంపన్నమగు నీ కలియుగ ప్రత్యక్షదైవమును స్వోపాస్య దేవతగా నుండిన బాగుండును అను తలంపుతో వ్యవహరించుచున్నారు కాని వేరుకాదు.

మహర్షిపుంగవుల వచనములగు పురాణములను కూడా చూడుము.

శ్రీ భాగవతము, దశమస్కంధము 89-వ అధ్యాయము ఇట్లు చెప్పుచున్నది.

పూర్వము సరస్వతీ నదీతీరమున జరిగిన దీర్ఘసత్రము నందు మహర్షులకు ముఖ, భుజ, నయన వైలక్షణ్యము కలిగి సృష్టి, స్థితి, లయమనెడుశక్తులచే ప్రకాశించు బ్రహ్మ, విష్ణు, రుద్రులను దేవాధీశులలో కోమహాశా (ఎవరు అధికులు) అను వితర్కము కలిగెను. ఆ మహత్వముగు తెలుసుకొనుటకై మహర్షులందరు బ్రహ్మపుత్రుడగు భృగుమహర్షిని పంపిరి.

ఆ భృగుమహర్షి బ్రహ్మసభకు వెళ్ళి సత్వపరీక్షకై, బ్రహ్మను స్తోత్రమును చేయక మిన్నకుండెను. అందుచే బ్రహ్మ కోపము కలవాడై ఆ కోపమును జలముచేత నగ్నినివలె వివేకముచేత శమింప జేసుకొనెను. పిమ్మట భృగు మహర్షి కైలాసమునకు వెళ్లెను. శివుడు వచ్చిన సోదరుని ఆలింగనము చేయబోవ, నీవు ఉత్పథవర్తివి అని అంగీకరించకపోయెను. అందుచే మహాదేవుడు శూల ముచే నామహర్షిని చంప ప్రయత్నించెను. పార్వతీదేవి పతిపాదముల వ్రాలి ఆ ఉద్యమమును శమింపచేసెను. అనంతరము భృగుమహర్షి వైకుంఠమునకు వెళ్లి ఏకాంతమున యున్న శ్రీ విష్ణువు యొక్క వక్షస్థలమున తన్నెను. వెంటనే మహావిష్ణువు తల్పము నుండి దిగి మహర్షి పాదముల వ్రాలి స్వాగతమును ప్రశ్నించి ఆసనమున కూర్చుండబెట్టెను.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
ఆదివారం 18-2-2018

సమస్యల పరిష్కరించేందుకే దళిత తేజం

నాతవరం, న్యూస్‌లీడర్: దళిత సమస్యలు పరిష్కరించేందుకే దళిత తేజం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అన్నారు. శనివారం నాతవరం మండలం మన్యపురట్ల, ఎంటి.పట్నం, బుచ్చంపేట గ్రామాల్లో జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నేతల విజయకుమార్ ఆధ్వర్యంలో చంద్రన్న ముందడుగు దళిత తేజం కార్యక్రమం నిర్వహించారు. ఈదళితల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. దళితుల సమస్యలను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, తాండవ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, పి.శేషుకుమార్ పాల్గొన్నారు.

శ్రీవిద్యా స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్


ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్ లీడర్

విద్యార్థులకు ఆహారపు విలువలు వాటి విశిష్టతలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించినట్లు శ్రీవిద్యా ఇంగ్లీసు మీడియం పాఠశాల డైరెక్టర్లు సిహెచ్ రామరాజు, వై నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల అవరణలో విద్యార్థులచే నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని డెంటల్ డాక్టర్ అశోక్ ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ బావి తరాలకు విలువైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు శ్రీవిద్యా పాఠశాల యాజమాన్యం చక్కని వేదికను ఏర్పాటు చేసిందని తెలిపారు. విద్యార్థుల జీవన సైలిలో ఎటువంటి ఆహారం తీసుకోవాలో వాటి విలువలపై కార్యక్రమం ద్వారా విద్యార్థులకే కాకుండా వారి తల్లిదండ్రులకు అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఆహారంలో వస్తున్న అనేక మార్పుల వల్ల విద్యార్థులు అనేక రోగాల భారిన పడుతున్నారని తెలిపారు. సరైన ఆహారం తీసుకోని కారణంగా బాలికలకు అనేక శారీరక రుగ్మతలు వ్యాపిస్తున్నాయని తెలిపారు. బాల బాలికలు ఎటువంటి పౌష్టికాహారం తీసుకోవాలో చక్కని అవహాన ఈ కార్యక్రమం ద్వారా పెరుగుతుందని తెలిపారు. రామరాజు మాట్లాడుతూ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారని, వారి చేతులతో వండిన 120 రకాల వంటకాలు, వివిధ రకాల కాయకూరలతోనే కాకుండా వివిధ రకాల ఫ్రూట్స్‌తో తయారు చేసి పదార్థాలు అబ్బుర పరిచాయని తెలిపారు. విజ్, నాన్‌విజ్ వంటకాల తయారీలో విద్యార్థులు చక్కని నైపుణ్యాన్ని ప్రదర్శించారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలు పాఠశాల ఆవరణలో విద్యార్థులచే నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ సిహెచ్‌ఎఎస్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆటోలపై ఆంక్షలు ఎత్తివేయాలి

ఏఐటీయూసీ, ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు


ఆర్టీవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న ఆటో కార్మికులు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

హైవే పై తిరిగే ఆటోలపై ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం ముందు అందోళనకు దిగారు. ఏఐటీయూసీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్టీవో కార్యాలయంనకు చేరుకొని అందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎస్.భద్రం, కోన లక్ష్మణలు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివినప్పటికీ తగిన ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువకులు ప్రైవేటు వ్యక్తుల వద్ద, ఫైనాన్స్ కంపెనీల వద్ద అప్పులు చేసి ఆటోలను కొనుక్కొని చాలీ చాలని ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, స్పేర్‌పార్ట్స్, రిపేరింగ్ ఛార్జీలు పెరిగిపోగా మరో పక్క పోలీసులు, ఆర్టీవో, ఆర్టీసీ వారు కేసులతో రోజంతా పడే కష్టాన్ని చలానాలకు, ఫెనాల్టీలకు పోతున్నాయని ఆరోపించారు. రోడ్డు రవాణాశాఖ అధికారులు అనకాపల్లి నుంచి అడ్డురోడ్డు వరకు గల జాతీయ రహదారిపై సాయంత్రం ఆరు గంటల నుంచి ఆటోల ప్రయాణాన్ని నిషేదిస్తూ తీసుకున్న నిర్ణయం మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు అన్న చందంగా ఉందని అన్నారు. ఇప్పటికే ఆటోల కోసం తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక ఫైనాన్స్ కంపెనీ వారు ఆటోలు స్వాధీనం చేసుకుంటుంటే ప్రభుత్వం జాతీయరహదారిపైన ఆటోలు నడిపితే సీజ్ చేస్తామని ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుబిల్లి శంకరరావు, కర్రి అప్పారావు, వి.అప్పారావు, కె.నాగరాజు, వై.సూరి అప్పారావు, పి. అర్జున, వి. లక్ష్మణరావు, సింహాచలం, ఎస్.వల్లి, ఎం.అప్పారావు, ఆర్.కొండబాబు, జి.అప్పలనాయుడు, సీహెచ్.నానాజీ, కె. రమణ, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 547వ జయంతి


శ్రీకృష్ణ దేవరాయలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

గాజువాక : న్యూస్‌లీడర్

శ్రీకృష్ణదేవరాయల 547వ జయంతిని గాజువాకలోగల రాయలకూడలి వద్ద కెటిబి కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమయానికి ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ శాసన సభ్యులు చింతలపూడి వెంకట్రామయ్య పాల్గోని ముందుగా శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా నీతికి నిదర్శనానికి మారుపేరుగా శ్రీ రాయలవారు నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు ఇప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెటిబి దక్షిణ విభాగం అధ్యక్షుడు మండలి శేషగిరిరావు, బీర వరహాలు, రాజాన రామారావు,మహాలక్ష్మినాయుడు, వైఎల్ నాయుడు, లింగేశ్వరరావు, పోలీసు నాయుడు, త్రినాథ్, గాజువాక కాపు నాయకులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని యోగా టీచర్ దుర్మరణం


వెంకటసత్యనారాయణ

నర్సీపట్నం, న్యూస్‌లీడర్:

బస్సు చక్రాల కింద పడి యోగా టీచర్ దుర్మరణం చెందారు. నర్సీపట్నం ఆర్టీసి డిపోలో జరిగిన ఈ దుర్ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన వీరవెంకటసత్యనారాయణ యోగా టీచర్‌గా పని చేస్తున్నాడు. పని మీద నర్సీపట్నం వచ్చారు. మృతుడికి మద్యం అలవాటు ఉందని పోలీసులు చెబుతున్నారు. ఆర్టీసి డిపోలో అర్ధరాత్రి సమయంలో ఆరుబయట నిద్రిస్తున్నాడు. బస్సులు వెనుకకు తిప్పే సమయంలో నిద్రిస్తున్న సత్యనారాయణ తలపై బస్సు టైర్లు ఎక్కాయి. తల గుర్తు పట్టడానికి వీలు లేని విధంగా నుజ్జునుజ్జు అయిపోయింది. అతని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా మృతుడి వివరాలను గుర్తించినట్లు నర్సీపట్నం టౌన్ సిఐ సింహాద్రినాయుడు తెలిపారు. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబీకులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

దేశానికి పల్లె సీమలే పట్టు కొమ్మలు...


సమావేశంలో మాట్లాడుతున్న తిప్పల చినఅప్పారావు

గాజువాక : న్యూస్‌లీడర్

దేశానికి పల్లే సీమలు పట్టుకొమ్ములుగా నిలిచాయని గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చిన అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మహాశివరాత్రిని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ సంస్థ మౌంట్ అబూలో నిర్వహించిన మహోత్సవాల్లో పాల్గొన్న కొత్త గాజువాక బ్రహ్మకుమారీస్ సభ్యులు శనివారం విశాఖ చేరుకోవడంతో వారికి సంస్థ ప్రతినిధులతో పాటుగా గాజువాక వర్తక సంఘం అధ్యక్షులు తిప్పల చిన అప్పారావు పాల్గోని వారికి పుష్ప గుచ్చాలు, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అయన మాట్లాడారు. గ్రామీణ వికాసం పై సంస్థ చేపట్టిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రపంచం నలు దిక్కులకూ బ్రహ్మకుమారీస్ సేవలు అందించేందుకు సంస్థ ప్రతినిధులు చేపడుతున్న కార్యక్రమాలతో ప్రపంచమే శాంతిని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. దేశానికి పల్లే సీమలే పట్టుకొమ్మలు అనే నానుడిని నిజం చేసేలా రాజయోగ శిక్షణ, యోగ బట్టీ, తదితర సేవా కార్యక్రమాలు బ్రహ్మకుమారీస్ సంస్థ చేపడుతుందని తెలిపారు. ప్రతీ గ్రామంలో ప్రజలకు శాంతిని అందించాలనే గురుతర భాద్యతలతో బ్రహ్మకుమారీస్ సంస్థ ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బికె భవానీ, బికె పూర్ణిమ, బికె వెంకటరావు, బికె ధర్మ, సంస్థ ప్రతినిదులు పాల్గోన్నారు.


దళితుల సంక్షేమానికి టీడీపీ కృషి


సమావేశంలో మాట్లాడుతున్న తెదెపా నాయకులు

గాజువాక : న్యూస్‌లీడర్

రాష్ట్రంలో ఉన్న దళితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని జిల్లా తెదెపా ఎస్సీసెల్ అధ్యక్షులు పుచ్చ విజయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తెదెపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు. దళిత సంక్షేమానికి అనేక పదకాలను చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. అయన ముఖ్యమంత్రిగా దళితులకు అందవలసిన ప్రభుత్వ పథకాలు అక్రమంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ మధ్యకాంలో వైసిపి ఎస్సీసెల్ నాయకులు చేస్తున్న ఆరోపణలు ప్రజలు నమ్మేస్థితిలో లేరని తెలిపారు. మూడు సంవత్సరాల్లో గాజువాక నియోజక వర్గంలో 25 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలో 30 ఏళ్ళ పాటు ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షనేత ప్రజలకు చేసిందేమీ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు సోమునాయుడు, సుజాత, పాల్గొన్నారు.

డిప్యూటీ తహాశీల్దార్‌గా నర్సింహమూర్తి



కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట మండలం డిప్యూటీ తహాశీల్దార్ ఆర్.నర్సింహమూర్తి శనివారం విధుల్లో చేరారు. ఈయన భీమలి నియోజకవర్గం ఆనందపురం మండలం నుంచి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహాశీల్దార్ కేవీఎస్ ప్రసాద్‌ను ఆనందపురం బదిలీ చేశారు. అమ్మాదులపాలెం భూవివాదంలో సస్పెండయిన ఆర్ఐ స్థానంలో విశాఖపట్నం అర్బన్, ల్యాండ్ సీలింగులో పనిచేస్తున్న కిశోర్‌ను కశింకోట ఆర్ఐగా నియమించారు. అయన కూడా శనివారం విధులలో చేరారు.

ఇ-సాఫ్ట్‌వేర్ ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలి

సీనియర్ మేనేజర్ ప్రాజెక్టు న్యూ ఆర్క్ టెక్నాలజీస్ ప్రతినిధి ఆర్. ప్రదీప్


మాట్లాడుతున్న సీనియర్ మేనేజర్ ప్రాజెక్టు న్యూ ఆర్క్ టెక్నాలజీస్ ప్రతినిధి ఆర్. ప్రదీప్ విద్యార్థి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఇ-సాఫ్ట్‌వేర్ యొక్క ప్రాముఖ్యతను సీనియర్ మేనేజర్ ప్రాజెక్టు న్యూ ఆర్క్ టెక్నాలజీస్ ప్రతినిధి ఆర్. ప్రదీప్ విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారు. స్థానిక దైట్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్టుమెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్, న్యూ ఆర్క్ టెక్నాలజీస్ బెంగళూరు వారిచే సంయుక్తంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ అనే సాఫ్ట్‌వేర్‌పై ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సివిల్ ఇంజనీరింగ్ రంగంలో పోటీ తత్వాన్ని ఎదుర్కొని ఉన్నతస్థానానికి చేరుకోవడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలో ఆర్. ప్రదీప్ తెలిపారు. దైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ రంగంలో ఉన్నత అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకోవాలనే విషయాలను విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. సివిల్ విభాగాధిపతి డాక్టర్ కె.హరికృష్ణ మాట్లాడుతూ నిర్మాణరంగంలో బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ మోడలింగ్ సాఫ్ట్‌వేర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్. ప్రభాకర్‌రావు, వివిధ విభాగాధిపతులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 6న మోదకొండమ్మ అమ్మవారి తీర్థం


మాట్లాడుతున్న ఛైర్మన్ అప్పలరాజు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగుల మోదకొండమ్మ తీర్థ మహోత్సవానికి మార్చి 6వ తేదీ మంగళవారం జరిపించడానికి మోదకొండమ్మ అలయ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాధు శ్రీనివాసురావు ఆధ్వర్యంలో శనివారం ఉదయం మోదకొండమ్మ అలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ పుప్పాలరాజు మాట్లాడుతూ మార్చి 6వ తేదీన అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. అమ్మవారి తీర్థంలో ఏడ్ల పందాలు, నేలవేషాలు, భారీ లైటింగు, మందుగుండు సామగ్రితో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాత్రికి జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో మార్వేరు ప్రేమకుమార్ ఆర్ట్ సినీ రికార్డింగు డ్యాన్సు, డ్యాన్సు బేబీ డ్యాన్సు, పౌరాణిక నాటకాలతో తీర్థం ఘనంగా నిర్వహించడానికి నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుట్టా నానాజీ, చల్లా రామస్వామి, గెంజి అప్పారావు, రాజేటి సూకరాజు, తుమ్మగంటి సతీష్ పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో పాస్ పుస్తకాలు అందిస్తాం


తహాశీల్దార్ రామారావు

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగుల మండలంలో అర్హులైన రైతులకు సకాలంలో పాసుపుస్తకాలను ఆన్‌లైన్ చేసి వెంటనే అందించే విధంగా ఏర్పాటు చేశామని మాడుగుల తహాశీల్దార్ లోకవరపు రామారావు అన్నారు. శనివారం ఉదయం అయన మాట్లాడుతూ కూర్మనాథపురంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించేందుకు సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. అసలైన భూయజమాను లను గుర్తించి వారి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి 11/ఎ ప్రకారం వారికి కలెక్టర్ అదేశాల ప్రకారం పాసు పుస్తకాలు ఆన్‌లైన్ చేసి అందిస్తామని చెప్పారు. మాడుగులలో వీఆర్వోగా పనిచేస్తున్న ఎ.వెంకటస్వామిని వమ్మలికి మార్పు చేశామని, సత్యవరం వీఆర్వోగా పనిచేస్తున్న ఆర్.అప్పారావును మాడుగుల వీఆర్వోగా నియమించామని చెప్పారు. వీరవల్లి అగ్రహారం వీఆర్వో సీహెచ్ చిట్టిబాబును కేజేపురం వీఆర్వోగా నియమించామని, వమ్మలి వీఆర్వోగా పనిచేస్తున్న గెంజి వెంకటరమణను వీరవల్లి అగ్రహారం వీఆర్వోగా నియమించామని చెప్పారు. వీఆర్వోలను మార్పు చేయడం ద్వారా రెవెన్యూకు సంబంధించిన పనులు మరింత వేగవంతమవుతాయని తహాశీల్దార్ రామారావు తెలిపారు.

ప్రశాంతినికేతన్ 27వ వార్షికోత్సవం

అనకాపల్లి, న్యూస్‌లీడర్:

స్థానిక రావుగోపాలరావు కళాక్షేత్రంలో శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రశాంతినికేతన్ ఎంవీపీఎస్ మూర్తి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ 27వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు కరస్పాండెంట్ దొడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారి కె. వెంకటేశ్వరరావు, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా వినియోగదారులఫోరం జిల్లా జడ్జి సీవీ సూర్యభాస్కరం, నటకీర్తి, సినీనటుడు రాజేంద్రప్రసాద్ అతిథులుగా దైట్ కరస్పాండెంట్ దాడి రత్నాకర్ , జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి , డాక్టర్ అకౌంటెంట్ ఎ.వి.రమణ, ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.భానుమూర్తి, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు వికాస్ పాండే తదితరులు విచ్చేస్తారని అయన తెలిపారు. పదో తరగతిలో పది కి పది పాయింట్లు సాధించిన పది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారి కె. వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేయబడునని శ్రీనివాసరావు తెలిపారు.

26న శ్రీస్వయంభూ వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం కల్యాణ మహోత్సవ ఆహ్వాన శుభపత్రికను దేవాల యం అవరణలో శనివారం దేవస్థానం ఈవో టీఎన్ ఎస్ శర్మ తదితరులు ఆవిష్కరించారు. ఈ నెల 26 రాత్రి తొమ్మిదిన్నర గంటలకు శ్రీ అలివేలుమంగమ్మ, శ్రీ వెంకటేశ్వర స్వామివారికి కల్యాణం జరిపించుటకు దైవజ్ఞలు నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావులు విచ్చేస్తారని ఆయన తెలిపారు. దేవాలయ ప్రధాన అర్చకులు పులకండం అప్పలాచార్యులు వారి పర్యవేక్షణలో పిళ్లావారి కుటుంబసభ్యులచే కల్యాణం జరిపించబడునని ఈవో శర్మ తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి శ్రీ స్వామివారి కల్యాణాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, సూరే సతీష్, బూడిద అప్పారావు, పీలా అచ్యుతరామారావు, కొణతాల గణేష్, రీసు అప్పలాచారి, కూరాకుల భారతి పాల్గొన్నారు.

చురుకుగా బస్‌షెల్టర్ నిర్మాణం



మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగుల బస్టాండ్ ఆవరణలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు నిధులు పది లక్షలతో నిర్మాణం అవుతున్న బస్ షెల్టర్ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఐదు లక్షల రూపాయలు బసు షెల్టర్ నిర్మాణానికి, మరో ఐదు లక్షలు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఎన్నో సంవత్సరాలుగా మాడుగుల బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు బస్‌షెల్టర్ లేక ఎండకి, వానకి తడుస్తూ ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను మాడుగుల మండల తెలుగుదేశంపార్టీ నాయకులు మండల ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకటరావు ఆధ్వర్యంలో ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసురావు దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరయ్యాయి. ఎట్టకేలకు బస్‌షెల్టర్ నిర్మాణంపై మాడుగుల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గవర్ల అనకాపల్లికి జిల్లా స్థాయి బహుమతి

మునగపాక, న్యూస్‌లీడర్: భరతమాత రూపాన్ని డ్రాయింగ్ ద్వారా చిత్రాన్ని గీయడం, భరతమాత విశిష్టతను, ప్రాముఖ్యతను, భరతమాత గొప్పతనాన్ని వివరించడంతోపాటు నవ భారత్ నిర్మాణానికి ఎంతోఅవసరమైనసలహాలు,సూచనలుతెలియజేసినందుకు మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామానికి జిల్లా స్థాయి బహుమతి లభించింది. ఆమ్ ఆద్మీపార్టీ (విశాఖ జిల్లా శాఖ) నిర్వహించిన భరతమాత గొప్పతనం, భరతమాతను అభిమానించడం, భరతమాతను ప్రేమించడం, నవ భారత నిర్మాణం వంటి వివిధ అంశాలపై చేపట్టిన ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలపై గవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన బొద్దేడ జగ్గఅప్పారావు పాల్గొని భరతమాత చిత్రాన్ని డ్రాయింగ్ వేసి, ఆయా అంశాలపై సవివిరంగా తెలియజేసి, జిల్లా స్థాయి బహుమతిని గెలుచుకున్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవం విశాఖపట్నం విజెఎఫ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సీతల్ మెదాన్, సామాజిక కార్యకర్త పి. శ్వేత పాల్గొన్నారు.

మనుగడ సాగాలంటే ఇంగ్లీషు అవసరం

ఫిల్మ్ హిస్టోరియన్ వీఏకె రంగారావు


మాట్లాడుతున్న ఫిల్మ్ హిస్టోరియన్ వి.ఎ.కె. రంగారావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

కనుమరుగైన సంస్కృతి, సాంప్రదాయాల పునరుద్ధరణకు కృషి జరగాలని బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రసిద్ధ రచయిత, ఫిల్మ్ హిస్టోరియన్, సినీ పరిశ్రమ తొలి పీఆర్‌వో, విమర్శకులు వి.ఏ.కె.రంగారావు పేర్కొన్నారు. శ్రీగౌరీ గ్రంథాలయంలో జరిగిన సినీ, కళా, నాట్య, సంగీత, శిల్ప, సాహిత్యం అంశాలపై జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మనదేశంలో భారతీయ సంస్కృతికి ప్రాధాన్యత తగ్గుతుండగా మరో పక్క విదేశీయులు మన సంస్కృతిని అలవరచుకోవడం పట్ల భారతీయులంతా ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. కులవృత్తులు పాటిస్తున్నంత కాలం సాంప్రదాయాకు ఎటువంటి ఇబ్బందులు కల్గలేదన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా మనుగడ సాగిం చాలంటే ఇంగ్లీషులో నైపుణ్యత ఉండాలన్నారు. తల్లి దండ్రులు తగిన శ్రద్ధ కనబరిస్తే ఇంగ్లీషుస్కూళ్లలో విద్య నభ్యసించిన వారు కూడా తెలుగును మరిచిపోరన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రంథాలయ గౌరవాధ్యక్షుడు మళ్ల సాంబశివరావు, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సాహితీ ప్రతినిధులు ఎం.వి.చలం, జి.రంగబాబు, గట్టి బ్రహ్మాజీ, తాటికొండ బాబ్జి, తమ్మన సుబ్బారావు, గ్రంథాలయ సభ్యులు పాల్గొన్నారు.

19 నుంచి 24 వరకు అమ్మవారి మూలవిరాట్‌కు దర్శనాలు నిలిపివేత

ఆలయ సహాయ కమిషనర్ ఎన్. సుజాత



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవం మార్చి 16 నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు నెల రోజులు పాటు అత్యంత వైభవంగా జరపనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎస్.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకొని ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు రంగులు వేయ నున్నామన్నారు. ఈ ఆరు రోజులు మూలవిరాట్‌కు దర్శనాలు నిలిపివేయడం జరిగిందని భక్తులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆమె కోరారు. ఈ ఆరు రోజులు దర్శనానికి వచ్చే భక్తులకు ఉత్సవమూర్తుల ద్వారా దర్శనం కల్పించబడునని ఆమె చెప్పారు. ఈ నెల 25వ తేదీన అమ్మవారి పునఃదర్శనం ప్రారంభమవుతుందని ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సుజాత తెలిపారు.

పారిశ్రామిక వేత్తల తయారీ బాధ్యత విశ్వవిద్యాలయాలపై వుంది

రాష్ట్ర ఐటి సలహాదారు జేఏ చౌదరి

ఎన్‌ఏడి, న్యూస్‌లీడర్:

విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి వర్సిటీలు తోడ్పాటునందించాలని ప్రభుత్వ ఐటీ సలహాదారు జె.ఎ.చౌదరి సూచించారు. ఆర్‌అండ్‌బీ వద్ద ఉన్న మారియట్ ఫెయిర్‌ఫీల్డ్ హోటల్లో ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఏపీఐటీఏ) ఆధ్వర్యంలో డిజిటల్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చౌదరి మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన పరిజ్ఞానం, పలు రకాల మానవ వనరులను ఉత్పత్తి చేసే నూతన సిలబస్‌ను తయారు చేసేలా డిజిటల్ రంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. రానున్న భవిష్యత్తులో సర్వీస్ రంగం, ఐటీ రంగంలో మంచి ఉపాధి అవకాశాలున్నాయన్నారు. సిలబస్‌ను తయారు చేసేటప్పుడు పారిశ్రామికవేత్తల సలహాలను తీసుకోవాలని కోరారు. ఏపీఐటీఏ సిఈఓ వీన్నీ పాత్రో మాట్లాడుతూ ఎడ్యుకేషన్ సమ్మిట్ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నూతన కోర్సులపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జోహో కార్పొరేషన్ డైరెక్టర్ డి.రాజేంద్రన్, బి.సుందర్, ఫిన్‌టెక్‌వాలీ ఉపాధ్యక్షురాలు రిబీ శివశాత్ప, గీతం కో-ఆర్డినేటర్ లెబెన్ జాన్సన్‌తోపాటు పలు కంపెనీల, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఉత్తరాంధ్ర జోన్

కోడి పందాలు, గొలుసు దుకాణాలపై పోలీసుల దాడులు

విజయనగరం,న్యూస్‌లీడర్ : జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఆదేశాలతో స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, కౌంటర్ ఇంటిలిజెన్స్ పోలీసులు జిల్లా వ్యాప్తంగా కోడి పందాలు, గొలుసు దుకాణాలపై ప్రత్యేక దాడులను నిర్వహించింది. బలిజిపేట మండలం సుభద్ర గ్రామంలో అక్రమంగా గొలుసు దుకాణం ద్వారా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు తమటాన నరేష్, గెంబలి ధనుంజయలను అదుపులోకి తీసుకొని, తదుపరి చర్యల నిమిత్తం బలిజిపేట పోలీసులకు అప్పగించారు.

విశాఖపట్నం
ఆదివారం 18-2-2018

సీఎంను విమర్శించే హక్కు గుడివాడకు లేదు

తెలుగు మహిళా అధ్యక్షురాలు లీలావతి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లీలావతి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని, రాష్ట్ర మంత్రులను విమర్శించే హక్కు వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్‌కు లేదని రాష్ట్రంలో ఏ1ముద్దాయి ఎవరో తెలుసుకొని మాట్లాడాలని తెలుగు మహిళా అధ్యక్షురాలు లీలావతి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టిపెట్టి ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికోసం పాటుపడుతున్న సీఎంను, మంత్రి గంటా శ్రీనివాసరావును విమర్శించడం ఆయన అవివే కానికి నిదర్శనమని ఆమె దుయ్యబట్టారు. మీనాయకుడి జైలు చరిత్ర తెలుసు కుని మాట్లాడాలని ఆమె హితవు పలికారు. ఈ సమావేశంలో తెలుగు మహి ళా జిల్లా ఉపాధ్యక్షురాలు బి.లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరి వి.సరోజిని, కార్యవర్గ సభ్యులు జి.పుష్పాక్షి, బి.లక్ష్మి, కె.విమల తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ గవర్నమెంట్ నోటరీ పబ్లిక్‌గా రత్నాకర్ నియామకం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సెంట్రల్ గవర్న మెంట్ నోటరీ పబ్లిక్‌గా శివకోటి వెంకట రత్నా కరరావు నియమితు లయ్యారు. గవర్న మెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్ డిపార్టుమెంట్ ఆఫ్ లీగల్ అఫైర్స్ శాస్త్రి భవన్ నుంచి ఈ మేరకు రత్నాకర్‌కు నియామ కపు ఉత్తర్వులు అందాయని నోటరీ రత్నాకర్ రావు తెలిపారు. ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను 2008లోని న్యాయవాదిగా నోటరీ గా కొనసాగానన్నారు. ప్రస్తుతం జాయింట్ సెక్రెటరి టు గవర్నమెంట్ లీగల్ అడ్వైజర్ రఘువీర్ సింగ్ వర్మ నోటరీని రెన్యువల్ చేసి ఉత్తర్వులు పంపా రన్నారు. ప్రస్తుతం నేను న్యాయ వాదిగా ఉంటూ నోటరీగా కొనసా గుతున్నానన్నారు. తాను 20 23 వరకు నోటరీగా కొనసాగుతా నన్నా రు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభు త్వం నోటరీగా రెన్యువల్స్ లేని కారణంగా పలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం తనను నోటరీ రెన్యువల్ చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. ఈ సంద ర్భంగా బార్ అసోసియేషన్ సెక్రెటరి ఎ.సాయి బాబా, పూసర్ల బాలకృష్ణ శు భాకాంక్షలు తెలిపారు.



చంద్రన్న ముందడుగు దళిత తేజం - తెలుగు దేశం కార్యక్రమం 8వ వార్డు ఎస్సీ కాలనీలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో దోడే వెంకట పట్టాభిరామ్, కాళ్ళ శంకర్, నెక్కంటి సత్తిబాబు, ఈశ్వ రరావు, బుడుమూరి గోవింద్, గాడి సత్యంతో పాటు నియోజక వర్గం దళితనాయకులు పాల్గొన్నారు
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సభ

సీతంపేట, న్యూస్‌లీడర్ : సీతంపేట చదువేఉన్నత శిఖరాలకు తీసుకు వెళు తుందని డిడి సీతారామయ్య తెలిపారు సీతంపేట బాలికల ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పలువురికి ఆకటు కున్నాయి ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కె.సుబ్బారావు, వార్డన్ అమలు పాల్గొన్నారు.

పీఎఫ్ బకాయి చెల్లించండి

మంత్రి లోకేష్‌కు జెడ్పీ ఛైర్‌పర్సన్ విన్నపం



మంత్రి లోకేష్‌తో మాట్లాడుతున్న స్వాతీరాణి

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఉద్యోగుల పిఎఫ్ బకాయి వెంటనే చెల్లించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతీరాణి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌బాబును కోరారు. ఈ మేరకు అమరావతిలో ఆయనను కలిసి విన్నవించారు. జిల్లా వ్యాప్తంగా జెడ్పీ ఉద్యోగులకు ప్రస్తుతం రూ.6.6కోట్ల పిఎఫ్ బకాయి ఉందని తెలిపారు. ఏటా రూ.1.6కోట్ల మేర చెల్లించాల్సి వస్తోందని వివరించారు. దీనివల్ల జిల్లాలో అభివ ృద్ధి పనులకు ఆటకం కలుగుతోందని తెలిపారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తే జెడ్పీకి ఆర్థిక భారం తగ్గుతుందని, తద్వారా అభివ ృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు. దీంతోపాటు ఎంపిడిఒ కార్యాలయాల్లోని కంప్యూటర్ ఆపరేటర్లకు 10నెలలుగా వేతనాలు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని ఛైర్‌పర్సన్ కోరారు. ఈ రెండు సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి లోకేష్ సానుకూలత వ్యక్తం చేశారు.

ఎస్సీలపై దాడులు చేసిన వారిని శిక్షించాలి

వేపాడ, న్యూస్‌లీడర్ : జిల్లాలో ఎస్సీ కులస్తులపై దాడులు చేస్తున్న పెత్తం దార్లపై కేసులు పెట్టి అరెస్టు చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి లోగిశ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం వేపాడ ప్రెస్‌క్లబ్ వద్ద మాలమహానాడు క్యాలెండర్‌ను ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎస్సీలపై నానాటికి కులవివక్షతతో దాడులు పెరగడం దారుణమన్నారు. అందులో ఎస్.కోట నియోజకవర్గం ముం దుంజలో ఉందన్నారు. ప్రతీ వందకేసుల్లో 30 కేసులు ఇక్కడే నమోదు అవు తున్నాయన్నారు. అంబేద్కర్ చిత్రపటం ప్రతి దళితుని ఇంట్లో అనే ఉద్దేశ్యంతో అడ్రాసులతో కేలండర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



నాయకులు కాటపల్లి రామారావు, కెవిఆర్ సత్యనారా యణ, రిక్కి అప్పారావు, రిక్కి వెంకటేష్, గుడివాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై రోజువారీ లక్ష్యాలు

జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం, న్యూస్‌లీడర్ : జిల్లాను ఈ నెలాఖరు నాటికి బహిరంగ మల విసర్జన రహితంగా రూపొందిం చాల్సి వున్నందున అన్ని మండలాలకు రోజు వారీ లక్ష్యాలను కేటాయిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చెప్పారు. మండలస్థాయి అధికారులంతా ఈ నె లాఖరు వరకు తమకు కేటాయిం చిన లక్ష్యాలపై దృష్టిసారించి పూర్తి చేయా లని ఆదేశించారు. మండల ప్రత్యేకాధి కారులు, ఎంపిడిఓలు, తహ శీల్దార్ లతో కలెక్టర్ రెండో విడత మరుగు దొడ్ల బిల్లుల చెల్లింపులపై కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కా న్ఫరెన్సు ద్వారా సమీక్షిం చారు. ఆయా మండల స్థాయి అధికా రులు క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లినపుడు ఆ త ర్వాతి స్థానంలో వున్న వారికి బిల్లుల చెల్లింపు బాధ్యతలు అప్పగించాలని, ఆ ద్వారా చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. మరుగుదొడ్లకు చెల్లిం పుల విషయమై ఇకపై రోజు ఉద యం, సాయంత్రం వేళల్లో రెండుసార్లు వీడియో, టెలికాన్ఫరెన్సుల ద్వారా సమీక్షి స్తామని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు,జిల్లాపరిషత్ సి.ఇ.ఓ. టి.వెంకటేశ్వ రరావు పాల్గొన్నారు.

తప్పుడు ధ్రువపత్రంతో సొసైటీ భవనం రిజిస్ట్రేషన్

సొసైటి ఉపాధ్యక్షుడు చింతు రామారావు



నరసన్నపేట,న్యూస్‌లీడర్ : స్థానిక ఇంధిరానగర్‌లో ఉన్న బిల్డింగ్ సొసైటి గత 15 సవంత్సరాల క్రితం ప్రజాప్ర యోజనా లకోసం కేటాయించిన స్థలం ప్రస్తు తం ప్రవేటు వక్తులకు తప్పుడు ధ్రువపత్రం పొందపరిచి రిజిస్ట్రేషన్ సొసైటి అధ్యక్షులు టంకాల అర్జున్ చేయించారని అది బైలా ప్రకారం నేరమని సొసైటి ఉపాధ్యక్షులు చిం తు.రామారవు అన్నారు.స్థానిక ఇంది రానగర్ కాలనీలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా చిం తు రామారావుతో పాటు డైరెక్టర్లు సదాశివుని కృష్ణ, పోట్నూరు నీలం, కాంతారావు,వి.కృష్ణరావు బీఎస్.శర్మ, మార్పు విజయ కుమార్‌లు మాట్లాడుతు, గతంలో బిల్డింగ్ సొసైటిని ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించిన స్థలాన్ని అప్పటి ప్రభుత్వం డీఆర్‌డీఏ శాఖకు అప్పగించి వేలాది రూపాయిలు వెచ్చించి జనపనార శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసారని వారు తెలిపారు. ఈ కేంద్రం నిర్వహించ బడలేక ఖాళీగా ఉన్న ఈ భవన్నాన్ని సొసైటి అధ్యక్షు లు టంకాల అర్జున్ ఈ మధ్య కాలంలో బాధ్యతలు చేప ట్టిన తరు వాత దానిని నిబంధ నలకు విరద్ధంగా సొసెటి స్థలాలను ఇష్టా రాజ్యంగా భావిస్తు తన స్వంత ప్రయో జనానికి ఉప యోగించుకుం టున్నారని చిం తు రామారవు తెలిపా రు. డి.ఆర్.డి.ఎ వారి ఆధ్వర్యంలో లక్షల రూపాయలతో నిర్మించి ఈ భవనం సొసైటి అధ్యక్షులు టంకాల అర్జున్ తప్పుడు ధ్రువపత్రాలు పొందపరిచి తన తల్లి టంకాల సుశీలమ్మగారి పేరున రిజిస్ట్రేషన డీడ్ చేయించారని రామారావు తెలిపారు మూడు రిజిస్టషన్ కూడ నిబంధనలకు విరుద్ధంగా చేసినందుకు తక్షణమే దర్యప్తు చేసి ప్రభుత్వ భవనాన్ని, ఖాళీ స్థలాన్ని రక్షించి సొసైటికి న్యాయం చేయాలని చింతు రామారావుతో పాటు డైరెక్టర్లు కోరారు.

ఇళ్ల స్థలాలపై ఇరువర్గాలు ఘర్షణ



మెంటాడ : పేదలకు ప్రభుత్వం ఇస్తున్న ఇళ్ల స్థలాల విషయంలో వైఎస్‌ఆర్, టిడిపి నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. నువ్వేంత అంటే నువ్వేంత అంటూ అరుపులు కేకలు వైఎస్‌ఆర్‌సిపి స ఈనియర్ నాయకులు చొక్కాకు సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి చలుమూరి వెంకటరావు (టిడిపి నేత)ల మధ్య మాటల యుద్ధం చివరకు తోపులాటల వరకు దారితీసింది. మండలంలోని గుర్ల తమ్మిరాజుపేట గ్రామంలో 2006 సంవత్సరంలో ప్రభుత్వం రైతుల నుంచి ఇళ్ల స్థలాలు కొరకు 2 ఎకరాలు భూమి కొనుగోలు చేసింది. అప్పట్లో కొంత మందికి పట్టాలిచ్చారు. ఖాళీగా ఉన్న స్థలాలను పేదలకు ఇవ్వాలని కోరుతూ ఇటీవల గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు పేదల ఇళ్ల స్థలం విషయమై గ్రామానికి డిప్యూటీ తహాశీల్దార్ అప్పారావు, రెవెన్యూ అధికారిణి వెంకటలక్ష్మి శుక్రవారం గ్రామానికి వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు వెళ్లారు. అధథికారుల మాటలను పక్కనపెట్టి గ్రామస్థులు మధ్య వైరం పెరిగింది. సర్వే నెం.62/9, 62/13, 62/26లలో 81 మందికి పట్టాలిచ్చారు. కొందరు ఇళ్లు కట్టుకున్నారు. కొంతమంది ఆర్థిక స్థోమత లేనందున ఖాళీగా వదిలేసారు. 21 మంది పేదలు స్థలాలు కొరకు దరఖాస్తు చేయగా వీరిలో అధికార పార్టీ నేతలు 21 మందిలో 13 మంది పేర్లు తొలగించారు. అర్హతులున్న వ ఆరిని తొలగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోగొట్టుకున్న నగదును వృద్ధునికి అందజేసిన పోలీసులు



విజయనగరం,న్యూస్‌లీడర్ : పట్టణంలోగల ఎల్.ఐ.సి. కార్యాలయంలో పాలసీ డబ్బులు రూ. 11 వేలు కట్టేందుకు వచ్చి, అపస్మారక స్థితికి వెళ్ళిపోయి, డబ్బులు పోగొట్టుకున్న వృద్ధుడుకు డబ్బులును అందించినట్లుగా విజయనగరం 1వ పట్టణ సిఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే విజయనగరం పట్టణం తోటపాలెంనకు చెందిన పి.వి.ఎస్.ఎస్. ప్రసాదరావు పాలసీ ప్రీమియం కట్టేందుగాను ఎల్.ఐ.సి. కార్యాల యానికి వచ్చి, క్యూలైనులో నిలబడ్డారు. అయితే, క్యూ పెద్దదిగా ఉండడం, క్యూలో ఎక్కువసేపు నిలిచి ఉన్న కారణంగా అతని సుగర్ లెవెల్స్ పడి పోయి, అక్కడినే అపస్మారక స్థితికి వెళ్ళిపో యారు.. ఆ సమయంలో అతని వద్ద గల పాలసీ ప్రీమియం డబ్బులు రూ. 11 వేలును అదే కార్యాలయానికి పని మీద వచ్చిన ఉపాధ్యాయుడు మీసాల నాగేశ్వరరావుకు దొరికాయి. అయితే ప్రసాదరావును అసుపత్రిలో చేర్పించే హడావిడిలో నగదు ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు వద్ద ఉండి పోయాయి. సదరు వృద్ధుని చిరునామా తెలియక పోవ డంతో, ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు విజయ నగరం 1వ పట్టణ పోలీసు స్టేషనుకు వెళ్ళి, జరిగిన వివరాలు తెలిపి, పాలసీ డబ్బులను పోలీసులకు అందజేశారు. విజయనగరం 1వ పట్టణ వృద్ధమిత్ర సమన్వయ కర్త జి. గౌరీ శంకరరావు ఎల్ఐసి కార్యాలయంలో గల సిసి ఫుటేజిని పరిశీలించి, ప్రసాదరావు ఆచూకీని కనిపెట్టారు. నాగే శ్వరరావు నిజాయితీని సిఐ చంద్రశేఖర్ అభినం దించారు. ప్రసాదరావు పోలీసులకు, నగదును అప్ప గించిన నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాంగణ ఎంపికలో 40 మందికి ఉద్యోగ అవకాశం



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

బొండపల్లి, న్యూస్‌లీడర్ :మండలంలో బొండపల్లి శ్రీసాయి కృష్ణ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం జరిగిన ప్రాంగణ ఎంపికలో 40 మందికి చోటు దక్కింది. జపాన్‌కు చెందిన ఇ సూజ్‌మోటారు కంపెనీ చేపట్టిన ఈ ప్రాంగణ ఎంపికలో అర్హత సాధించిన అభ్యర్థులకు శ్రీసిటీ చిత్తూరులో ఉన్న ఇసుజ్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ మహందాతనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో ఈ కళాశాలను ప్రారంభించి ఇప్పటివరకు 1500 మంది విద్యార్థులను తీర్చిదిద్దామని, వారిలో సుమారు 600 మందికి పలు విడతలు ప్రాంగణ ఎంపిక చేపట్ట బెంగుళూరు స్పైయిసర్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ - చెన్నయ్ లైయా గ్రూప్ ఆఫ్ కంపెనీ, ఎలూరు ఇసూజ్‌మోటార్స్, విశాఖ హీరో హెూండా తదితర కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు.

యువత - మహిళా సాధికారతపై అవగాహన

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఎంవిజిఆర్ ఎన్ఎస్ఎస్ విభాగంలో ఐదవ రోజు సందర్భంగా యువత - మహిళా సాధికారిత మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మహారాజ విజయరామ గజపతి కళాశాల దత్తత గ్రామం బొడ్డవలస పంచాయతీలో గ్రామ మహిళలకు రంగోళి పోటీ నిర్వహించారు. చిన్నారులకు లెయన్‌స్పూన్, మ్యూజికల్ చైర్ నిర్వహించారు. యువతకు క్రికెట్, కబడ్డీ పోటీలు నిర్వహించి ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల స్పెషల్ క్యాంప్ చివరి రోజు 17న ఎంవిజిఆర్ కళాశాల ప్రధానాచార్యుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని ఎన్ఎస్ఎస్ పిఓ డా.సర్వారావు మీడియాకు తెలియజేశారు. జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ విజయనగరం పరిధి ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ట్రైనింగ్ టీచర్ సురేష్ ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువును అర్థాంతరంగా ఆపేసిన యువతీ యువకులకు ట్రైనింగ్ ఉచితంగా ఇచ్చి ఉపాధి కల్పించడంలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేసన్ తోడ్పడుతుందని, ప్రస్తుత యువత ప్రభుత్వ కొలువుల కోసం మాత్రమే కాకుండా ఏదేని వృత్తిలో నైపుణ్యం సంపాదించాలని కోరారు. ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌ల్ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం 4000 కోట్లు కేటాయించిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు మహిళలు కుట్టుమిషన్ ట్రైనింగ్ కోసం, యువకులు కంప్యూటర్ ట్రైనింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంవిజిఆర్ కళాశాల ప్రధానాచార్యులు సంపూర్ణ మద్దతును అందజేసి విజయవంతం కావడంలో సహకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోపాడ లక్ష్మి, ఎన్ఎస్-ఎస్ పిఓ డా.సర్వారావు, సహాయ ఆచార్యులు పాలవలస శ్రీనివాసరావు, సహాయ ఆచార్యులు ఇ.కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సాధు పరిషత్ మహాసభలు ప్రారంభం



పతాక ఆవిష్కరణలో పాల్గొన్న సంపూర్ణానందగిరి స్వామి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఎంవీపీ కాలనీలో గల టీటీడీ కల్యాణమం డపంలో అఖిలాంధ్ర సాధు పరిషత్ 53వ మహాసభలు సుప్రభాతం, భగవ ద్గీత పారాయణం, పూజా హెూమంతో ప్రారంభమయ్యాయి. పరిషత్ అధ్య క్షులు సంపూర్ణానందగిరి స్వామి ప్రణవ పతాకావిష్కరణ చేసి మహా సభలను ప్రారంభించారు. అనంతరం మహాసభల సంచికను ఆవిష్కరిం చారు. శు కబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి ప్రారంభ ఉపన్యాసం చేసారు. ఆచార్య శ్రీహరితీర్థ స్వామి, విష్ణు సేవానందగిరి స్వామి, పరమా త్మానందగిరి స్వామి, సనకనందగిరి స్వామి, నిర్మలానందగిరి స్వామి, బ్రహ్మ చారి కృష్ణానందస్వామి తదితరులు ఈ మహాసభల్లో పాల్గొని ప్రసగిం చారు.

18న యూటీఎఫ్ మహిళా సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈనెల 18న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ విశాఖజిల్లా మహిళా విభాగం ఆధ్వ ర్యం లో మహిళా ఉపాధ్యాయుల సదస్సు నిర్వహించనున్నట్లు యూటీ ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.కె.జాజులు, వైవిఆర్‌కే. ప్రసాద్ ఒక ప్రకనటలో తెలిపారు. ఈ సదస్సు ఎన్‌ఏడీ జంక్ష న్‌లో గల యూటీఎఫ్ జిల్లా కార్యాలంలో ఉదయం 10గంట లకు ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ఈ సదస్సులో జిల్లాలోని అన్నిమండలాల నుంచి మహిళా ఉపాధ్యాయుల ప్రతినిధులు హాజ రవుతారన్నారు. ఐద్వా వర్కింగ్ ఉమెన్ ఆర్గనైజేషన్, యూటీ ఎఫ్ నుంచి వక్తలు మాట్లాడతారని తెలిపారు. పూర్తివివరాలకు 850133883, 7729882022, 98660464 79 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : మంత్రి అచ్చెన్న

టెక్కలి న్యూస్ లీడర్: స్థానిక టెక్కలి పార్టీ ఆఫీస్‌లో నియజక వర్గం స్థాయి సమన్వయం కమిటీ సమావేశం టెక్కలిలో ప్రతి ఒక్కరూ సమస్యలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు అడిగి తెలుసుకున్నా రు, ప్రతి ఒక్కరు కలుపుకొని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని అన్నారు, ఈకార్యక్రమంలో,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు బాగది శేషగిరిరావు, టెక్కలి మండల అధ్యక్షరాలు మట్ట సుందరమ్మ,జెడ్పీటీసీ .కర్రిక సుప్రియ, 4మం డలంలోని వచ్చిన ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వివో హెల్త్‌కేర్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మెడికల్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరంలో సేవారంగంలో చాలా వరకు ఉపాధి అవకాశాలు ఉన్నా యని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ద్వారకానగర్‌లో వివో హెల్త్‌కేర్ ఇన్‌స్టి ట్యూట్‌ను గంటా శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని మైనారిటీ (ముస్లిం, క్రిస్టియన్) నిరుద్యోగ యువతకు ఆసుపత్రి దయాగ్నస్టిక్ రంగంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని, ఆసక్తిగల వారు ధరఖాస్తు చేసుకోవాలని నిర్వహా కులు తెలిపారు. కోర్సు వివరాలు జనరల్ డ్యూటి అసిస్టెంట్, ఎమర్జెన్సీ మెడి కల్ టెక్నీషియన్, డయాలసిస్ టెక్నీషియన్, డెంటల్ అసిస్టెంట్, ఫ్లేబోటమీ టెక్నీషియన్ ఈ కోర్సులకు 10 నుండి డిగ్రీ పూర్తి చేసిన 19 నుండి 35 సంవత్సరాల మధ్య వయసుగల యువతీ యువకులకు ఈ సదవకాశం కల్పి స్తున్నామని, ఇతర వివరాలకు 709370455, 9742068879 నెంబర్ల ను సంప్రదించండి.

టీఎల్ఎఫ్ అధ్యక్షుడు సింహాచానికి సత్కారం



సింహాచలంను సత్కరిస్తున్న వార్డు సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ జోన్-3 25,30,44వ వార్డులలో టీఎల్ఎఫ్ అధ్యక్షుడుగా ఎన్నికైన కొల్లి సింహాచలాన్ని 25వ వార్డు టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పాతపోస్టాఫీసు వద్ద షాదీఖనలో జరిగిన ఈ కార్యక్రమంలో 25వ వార్డు టీడీపీ అధ్యక్షులు దానేష్, టీడీపీ నాయకులు బాబ్జి, రెహంతుల్లా, ఘన, ఎం. శ్రీను, గోవిందమ్మ తదితరులు సింహాచలానికి దుశాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, హనీఫ్, పైడిరత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కోసం విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ చేస్తున విద్యార్థులు

గజపతినగరం, న్యూస్‌లీడర్ : ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని డి మాండ్ చేస్తూ తాడ్డి యువసేన ఆధ్వర్యాన వందలాది మంది విద్యార్థులు శు క్రవారం గజపతినగరంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి చంపావతి నది వంతెన వరకు వెయ్యి మంది విద్యార్థులతో భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాలుగురోడ్ల జంక్షన్‌లో జాతీయ రహదా రిపై ప్రజలను ఉద్దేశించి తాడ్డి యువసేన అధ్యక్షుడు తాడ్డి జశ్వంత్ మాట్లా డుతూ ప్రత్యేక హెూదా సాధనకు అవసరమైతే ఆమరణ దీక్ష చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవిభజన వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విభజన సమయంలో ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పిన బిజెపి ఇంత వరకు అమలు చేయక పోవడం శోచనీయమన్నారు. ప్రత్యేక ప్యాకేజీ ఆదుక్కునే లాంటిదన్నారు. న్యాయ బద్ధంగా రావాల్సిన ప్రత్యేకహెూదాను కేం ద్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో యువసేన సభ్యులు లెంక స్వామినాయుడు, లెంకరోహిత్, శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.



భారీ భూకంపం

వణికిన మెక్సికో వాసులు

మెక్సికో :
భారీ భూకంపంతో మెక్సికో వణికిపోయింది. శుక్రవారం రాత్రి నగరానికి 200 మైళ్ల దూరంలోని దక్షిణ పసిఫిక్ తీరంలో ఈ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.5గా నమోదైంది. భూకంపం దాటికి ఓక్సాకా రాష్ట్రంలోని పినోటేపా నసియోనల్ పట్టణంలో తీవ్ర ప్రభావం చూపింది. ఇక మెక్సికో నగరంలో భవనాలు రెండు నిమిషాల పాటు కుదుపునకు గురయ్యాయి. ప్రజలు భయభ్రాంతులకు గురై ఇండ్లనుంచి వీధులకు పరుగులు తీశారు. ప్రాణ, ఆస్తి నష్టవివరాలు తెలియాల్సి ఉంది. గత సెప్టెంబర్‌లో మెక్సికోలో సంభవించిన భారీ భూకంపంలో 300 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. 1985లో సంభవించిన భారీ భూకంపం 10 వేల మంది ప్రాణాలు బలి తీసుకుంది. ఈ నేపథ్యంలో మరోసారి భూకంపంతో ప్రజలు భీతిల్లిపోయారు.

సీసీఎస్ విచారణకు హాజరైన వర్మ..

పూర్తి స్థాయిలో విచారిస్తామన్న సైబర్ క్రైమ్ డీసీపీ



హైదరబాద్:
సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ రూపొందించిన 'జీఎస్టీ' వెబ్ చిత్రం పెను దుమారాన్ని రేపిన సంగతి సంగతి తెలిసిందే. చిత్రంలో అశ్లీలతపై మహిళా సంఘాలు మండిపడ్డాయి. ఇదే సమయంలో మహిళలను కించపరిచేలా వర్మ మాట్లాడారంటూ హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు మహిళా సంఘాల నేతలు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, కాసేపటి క్రితం పోలీసు విచారణ కోసం వర్మ సీసీఎస్ కార్యాలయానికి హాజరయ్యారు. ఆయనతో పాటు ఆయన అడ్వొకేట్ కూడా వచ్చారు.

కార్యాలయంలోకి వీరిద్దరిని తప్ప, మరెవరినీ లోపలకు అనుమతించలేదు. దీనికి ముందు... ఓ టీవీ ఛానల్ తో సైబర్ క్రైమ్ డీసీపీ రఘువీర్ మాట్లాడుతూ, వర్మను పూర్తి స్థాయిలో విచారిస్తామని చెప్పారు. అందరిలాగానే సామాన్య నిందితుడిగానే వర్మను పరిగణి°స్తామని... చట్టం దృష్టిలో అందరూ సమానమే అని తెలిపారు. దాదాపు 4 గంటల పాటు విచారణ జరిగే అవకాశం ఉందని చెప్పారు. జీఎస్టీ సినిమాను ఎందుకు తీశారో ఆయన సమాధానం చెప్పాలని అన్నారు. ఆర్జీవీ ఇచ్చే సమాధానాలను బట్టీ ఆయనను అరెస్ట్ చేయాలా? వద్దా? అనే అంశాన్ని నిర్ణయిస్తామని చెప్పారు.

రైల్వే కోచ్ బుకింగ్ మరింత సులువు



హైదరాబాద్:
మ్యారేజ్ పార్టీకి ప్రత్యేక రైల్వే కోచ్ కావాలన్నా.. లేక ఆధ్యాత్మిక టూర్‌కు స్పెషల్ బోగీలో వెళ్లాలనుకున్నా.. ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే ప్రత్యేకంగా రైల్వే బోగీని బుక్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. దీనికి సంబంధించి తాజాగా రైల్వేశాఖ కొన్ని సూచనలను రిలీజ్ చేసింది. ఇండియన్ రైల్వే టూరిజం అండ్ క్యాటరింగ్ కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ)కు సంబంధించిన వెబ్‌సైట్ నుంచి ప్రత్యేక కోచ్‌లను బుక్ చేసుకోవచ్చు. అయితే ఫుల్ ట్రైన్ టారిఫ్(ఎఫ్‌టీఆర్) ప్రకారం అనుమతి ఇవ్వడం జరుగుతుంది. టికెట్ ధరపై అధికంగా అయిదు శాతం పన్ను విధిస్తారు. మరో 30 శాతం సర్వీసు ఛార్జీను వసూల్ చేస్తారు. ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రైల్వే కోచ్‌లను బుక్ చేసుకునే ప్రక్రియను మరింత సులువు చేశామని రైల్వే బోర్డు ఓ ప్రకటనలో పేర్కొన్నది.

సూది రంధ్రంలో కేసీఆర్ బంగారు విగ్రహం

కాచిగూడ :



తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మది నాన్ని పురస్కరించుకుని సూక్ష్మ కళాకారుడు డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్ సూది రంధ్రంలో ఇమిడే ఆయన బంగారు విగ్రహాన్ని తయారుచేశారు. నగరంలోని హస్తినాపురంనకు చెందిన విద్యాధర్ 14 మిల్లీగ్రాముల బంగారంతో వారం రోజులు శ్రమించి సూది రంధ్రంలో ఇమిడే కేసీఆర్ బంగారు విగ్రహాన్ని రూపొందించడం విశేషం. విద్యాధర్ గతంలో తల వెంట్రుకపై 'జై కేసీఆర్... జై తెలంగాణ' అని రాసి కేసీఆర్‌కు బహూకరించి ఆయన ప్రశంసలు అందుకున్నారు.

సెన్సార్ తెరలతో

యాక్సిడెంట్‌లకు చెక్



ఢిల్లీ:
ట్రాఫిక్ కూడళ్లలో సిగ్నల్ లైట్లు పడినా వాహనదారులు ఒక్కోసారి దూసుకుపోవటం.. లేదా వాహనాల మధ్య నుంచే రోడ్డును దాటాలని పాదాచారులు చేసే ప్రయత్నం ప్రమాదాలకు దారి తీయటం చూస్తున్నాం. అయితే సాంకేతికతకు మరింత ఆధునీకరణ తోడైతే అలాంటి ఘటనలను నివారించొచ్చని శాస్త్రవేత్తలు నిరూపిస్తున్నారు. సెన్సార్ స్క్రీన్ల ద్వారా యాక్సిడెంట్లకు చెక్ పెట్టొచ్చని చెబుతున్నారు.

దీని ప్రకారం సిగ్నల్ వద్ద ముందుగా ఇరు పక్కల పెద్ద తెరలు కనిపిస్తాయి. వాటి మీద టైమ్ పడుతుంది. ఈ సమయంలో వాహనాలు ఫ్రీగా వెళ్లిపోతుంటాయి. వాటిని దాటి ఎవరైనా రోడ్డు దాటాలని ప్రయత్నిస్తే వెంటనే అలారం మోగి ట్రాఫిక్‌ను పర్యవేక్షించేవారికి సందేశం వెళ్తుంది. మరోవైపు వాహనాలు వెళ్తున్న దిశలో కూడా ఈ స్క్రీన్లు దర్శనమిచ్చినప్పుడు వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోతాయి. అప్పుడు పాదాచారులు నిరభ్యరంతంగా రోడ్డును దాటేయొచ్చు. ఉత్తర ఉక్రెయిన్‌లోని చెర్నిహివ్ నగరంలో ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టు ప్రారంభించగా.. అది సత్ఫలితాన్ని ఇస్తోంది. త్వరలో దీనిని వివిధ దేశాలకు విస్తరించాలని ప్రాజెక్టును చేపట్టిన యూ-కోరీచన్ సంస్థ ఆలోచన చేస్తోంది.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా తెరాస నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల రక్తదాన, వైద్య శిబిరాలతో పాటు ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పార్టీ కార్యాలయాల్లోనూ కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకొంటున్నారు.

కేసీఆర్‌కు గవర్నర్ నరసింహన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ జన్మదినం సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఇంద్రకరణ్ రెడ్డిలు దర్శించుకున్నారు. అనంతరం ఆయుష్ హోమంలో వీరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో మహిళలు, స్థానిక నేతలు హాజరయ్యారు.

వినియోగదారుల ఉద్యమ నేత చాపాకుమార్ మృతి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:



ప్రముఖ వినియోగదారుల ఉద్యమ నాయకుడు చాపాకుమార్ (71) మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు వున్నారు. ఆయనకు పక్షవాతం రావడంతో గత నెల 16 నుంచి చికిత్స పొందుతున్నారు. ఆయన విశాఖ పోర్టు ట్రస్టులో పనిచేస్తూ స్వచ్ఛంద విరమణ చేశారు. వినియోగదారుల సంఘాల సమాఖ్యకు అధ్యక్షునిగా సేవలందించారు. వినియోగదారుల చట్టం అమలులోకి వచ్చిన కొత్తలో దీనిపై ప్రజల్లో అవగాహన కలిగించడానికి ఆయన విశేష కృషి చేశారు. రైల్వేన్యూకాలనీలోని సుబ్బలక్ష్మినగర్‌లో గల ఇంటి వద్ద ఆయన భౌతికకాయానికి పలువురు నివాళులర్పించారు.

సింగపూర్ పర్యటనకు వెళ్లనున్న ఏపీ రాజధాని రైతులు

సింగపూర్ పర్యటనకు 41 మంది రైతులు
రేపటి నుంచి మూడు రోజుల పాటు
సింగపూర్‌లో ముఖ్యమైన ప్రదేశాలు, కట్టడాల సందర్శన

నవ్యాంధ్ర రాజధాని అమరావతికి భూములిచ్చిన రైతులను సింగపూర్ పర్యటనకు సీఆర్డీయే తీసుకువెళుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా చివరి పర్యటన రేపటి నుంచి ప్రారంభం కానుంది. రాజధానిలోని పలు గ్రామాలకు చెందిన 41 మంది రైతులు సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో సింగపూర్ లోని ముఖ్యమైన ప్రదేశాలను, కట్టడాలను రైతులు సందర్శిస్తారు.

అక్కడి విశేషాలను ఆ దేశ అధికారుల ద్వారా రైతులు తెలుసుకుంటారు. రైతులకు, సింగపూర్ అధికారులకు మధ్య సంధానకర్తలుగా సీఆర్డీయే అధికారులు కృష్ణ కపర్ది, దివ్య తదితరులు వ్యవహరించనున్నారు. రైతులు సింగపూర్ పర్యటన ముగించుకుని ఈ నెల 22న తిరిగి వస్తారు. కాగా,



సింగపూర్ దేశాన్ని రైతులు ప్రత్యక్షంగా చూసి, అదే తరహాలో అమరావతి అభివృద్ధి చెందేలా తమ వంతు తోడ్పాటును అందించే నిమిత్తం ఈ పర్యటనను రైతులకు సీఆర్డీయే నిర్వహిస్తోంది.

కలెక్టర్‌పై కేసు కొట్టివేత

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:



జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్‌పై నమోదైన అట్రాసిటీ కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఆయనపై చేసిన ఆరోపణల్లో నిజం లేదని పోలీసులు తేల్చి కోర్టుకు వివరాలు సమర్పించిన నేపథ్యంలో న్యాయమూర్తి ఈ మేరకు తీర్పు వెలవరించారు. షెడ్యూల్ తెగకు చెందిన ఒక యువతి ప్రేమ పేరిట మోసపోయింది. ఆమెకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన పరిహారం మంజూరులో అన్యాయం జరిగిందంటూ కలెక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులపై అట్రాసిటీ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ జరిపిన పోలీసులు ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు అవాస్తవం అని ధృవీకరించారు.దాంతో కలెక్టర్ కేసు నుంచి బయటపడ్డారు.

అభివృద్ధి పథంలో విశాఖ పోర్టు ట్రస్ట్

ఫలితాన్నిచ్చిన సంస్కరణలు
కీలక నిర్ణయాలతోనే అభివృద్ధి
టెక్నాలజీ వినియోగంతో
అంతర్జాతీయ గుర్తింపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:
విశాఖ నగరంలో జాతీయ స్థాయి సంస్థలు ఎన్నో ఉన్నా పోర్టుట్రస్ట్ స్థానం ప్రత్యేకం. దశాబ్దాల సంవత్సరాల చరిత్ర సొంతం చేసుకున్న విశాఖ పోర్టు ట్రస్ట్ జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకు పొందడం హర్షణీయం. దేశంలోని 13 పోర్టుల పనితీరును వివిధ కోణాల్లో పరిశీలించి అధ్యయనం చేసిన కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ విశాఖ పోర్టును దేశంలో అత్యుత్తమ పోర్టుల్లో మూడవదిగా ప్రకటించింది. గత సంవత్సరం కూడా విశాఖ పోర్టు పరిశుభ్రమైన పోర్టుల్లో రెండో స్థానాన్ని పొందింది. ఇది నిజంగా గర్వించదగ్గ విషయం. అయితే ఎన్నో సవాళ్ళను అధిగమించాకే పోర్టు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును గెలుచుకుందనేది నిర్వివాదం. పోర్టుట్రస్ట్‌ను ఈ స్థాయికి తీసుకురావడానికి యాజమాన్యం, అధికారులు చేసిన కృషి ప్రశంసనీయం. అన్నిటికంటే ముఖ్యంగా ఇటీవల కాలంలో యాజమాన్యం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు, వాటిని అమలు చేయడానికి సిబ్బంది చేసిన కృషి అభినందనీయం. కొన్ని అంశాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడం సాహసమనే చెప్పాలి. ప్రయివేటు సంస్థల్లో ఉన్న వెసులుబాటు ప్రభుత్వ రంగంలోని సంస్థలకు ఉండదనేది తెలిసిన విషయమే. అయితే పోటీని ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవడం తప్పనిసరి. విపిటీ ఛైర్మన్ కృష్ణబాబు ఈ విషయంలో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని సంస్థను అభివృద్ధి బాటలో పయనించేలా చేశారు. అంతే కాకుండా సంస్థకు ఉన్న వసతులను, సౌకర్యాలను, మార్కెట్ చేయడంలో కూడా ఆయన సారథ్యంలోని బృందం విజయం సాధించింది. ఆధునిక టెక్నాలజీ వినియోగంలో పోర్టు ఇటీవల కాలంలో కొత్త పుంతలు తొక్కింది. పనులు వేగవంతం కావడం, భద్రతా ప్రమాణాల స్థాయిని పెంచడం, నిర్వాహణ వ్యయాన్ని తగ్గించడం, సేవల నాణ్యతను పెంచడం మొదలైన వాటిల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో పోర్టు ముందంజ వేసింది. ఆధునిక పరిజ్ఞానాన్ని సాంకేతిక విభాగాల్లోనే కాక, కార్యాలయ నిర్వా హణ, భద్రత, అనుమతుల పరిశీలన, మంజూరు, వివాదాల పరిష్కారం వంటి విభాగాల్లో కూడా సమర్థవంతంగా వినియోగించడంతో పోర్టు పనితీరులో చెప్పుకోదగ్గ అభివృద్ధి కనబడింది.




ఫలితంగా అంతర్జాతీయ సంస్థల దృష్టిని సైతం ఆకర్షించగలిగింది. 100 మెగా వాట్ల సౌర విద్యుత్ ప్లాంటు, అణువణువూ కనబడేలా సీసీటీవీ కెమేరాల ఏర్పాటు, కాలుష్యనివారణకు చేపట్టిన చర్యలు, పోర్టులో జరిగే ఎగుమతి, దిగుమతులు వేగవంతం చేయడం వంటివి మంచి ఫలితాలిచ్చాయి. వీటి ఫలితంగా విశాఖ పోర్టు గొప్ప రికార్డు నమోదు చేసుకొంది. విశాఖ పోర్టుకు దేశంలోని పోర్టుల్లో మూడవ స్థానం రావడం పట్ల సర్వత్రా హర్ష వ్యక్తం అవుతోంది. రానున్న రోజుల్లో పోర్టు మరిన్ని అవార్డులను, రికార్డులను సొంతం చేసుకుంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీ పేరెత్తితేనే ప్రజలు మండిపడుతున్నారు

- సమయం చూసి ఎదురుతిరిగిన చంద్రబాబు
- కలుద్దామనుకున్న వైసీపీ సైతం వెనక్కి
- ఇక్కడి వ్యతిరేకత పక్కరాష్ట్రాలకు పాకే అవకాశం

అమరావతి:



నవ్యాంధ్రప్రదేశ్‌కు విభజన హామీల అమలులో బీజేపీ ప్రభుత్వ నిర్లిప్త వైఖరికి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఆగ్రహంతో ఊగిపోతున్నారు. సమయం చూసి సమాధానం చెప్పేందుకు సిద్ధమైనట్లు కనిపిస్తున్నారు. బీజేపీకి ఓటు వేసే ప్రసక్తే లేదని, నిరుడి ఎన్నికలలో కాంగ్రెస్‌కు పట్టిన గతే చూపేందుకు సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. రైలు, బస్సు ప్రయాణాల్లోనూ, టీ, హోటల్ దుకాణాలు ఎక్కడ చూసినా ప్రధాని మోదిని విమర్శిస్తూ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ, వైసీపీలో ఎవరు బీజేపీతో పొత్తుపెట్టుకున్నా వ్యతిరేకత చూపేందుకు ఓటర్లు వెనకాడేలా లేరు. దీంతో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ కూడా తెగదెంపులకు సిద్ధమైనట్లు టీడీపీ నేతల వ్యాఖ్యలు అర్థం పడుతున్నాయి. మూడున్నరేళ్లుగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు కేంద్ర వైఖరిని నిందిస్తూ వచ్చినా సీఎం చంద్రబాబు వెనకేసుకునే వచ్చారు. "మనకి మన రాష్ట్రమే కేంద్రానికి చాలా రాష్ట్రాలున్నా"యంటూ చెప్పుకొచ్చారు. ఎదురుతిరిగి బయటకొస్తే వచ్చేవి కూడా రావంటూ బుకాయించారు. ఈ మెతక వైఖరి వల్ల రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతుందన్న వాదనలను బాబు కొట్టిపడేశారు. అయితే ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఏపీకి సాయం చేసేందుకు బీజేపీ సిద్ధంగా లేదన్న సంకేతం అందరికి చేరింది. ముందునుంచి లబోదిబోమంటోన్న నేతల గళాలు వాస్తవమని తేలింది. దీంతో సీఎం చంద్రబాబు కూడా తన వైఖరి మార్చారు. పార్లమెంట్‌లో కేంద్ర విధానానికి వ్యతిరేకంగా తమ ఎంపీలు నిరసనలు తెలియజేశారు. అక్కడ ఎంపీ గల్లా జయదేవ్ ప్రసంగం ఏపీకి జరిగిన అన్యాయం దేశవ్యాప్తంగా చాటిచెప్పింది. ఏపీలో బీజేపీ రాష్ట్ర నాయకులు తమ ఉనికిని కాపాడుకునందేకు, ఏపీకి చేసిన సాయం గురించి చెప్పేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఏ దశలోనూ ఫలించడంలేదు. బీజేపీపై వెల్లువెత్తిన ప్రజాగ్రహంతో కలుద్దామనుకున్న ప్రతిపక్ష వైసీపీ కూడా బాట మార్చుకున్నది. వైసీపీ అధినేత జగన్ కూడా రాష్ట్రానికి హోదా ఇస్తేనే బీజేపీ కలిసేందుకు సిద్ధమని గతంలో ప్రకటించారు. మరోపక్క జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా విభజన హామీల కోసం తన పంథాలో ఉద్యమించేందుకు మేధావివర్గాన్ని కూడబెట్టారు. రాజధాని కూడా లేకుండా జరిగిన విభజనకు ఆంధ్రప్రదేశ్ పట్ల పక్క రాష్ట్రాలు సైతం మృదుస్వభావం కలిగివున్నాయి. ఏపీకి న్యాయం చేయాలని ఏపీ ఎంపీలతో పార్లమెంట్‌లో వంతు పలకడమే ఇందుకు నిదర్శనం. చివరికి మొన్నటి వరకు కలిసున్న తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులు కూడా ఏపీకి మద్దతుగా నిలిచాయి. ఇప్పటికైనా సంప్రదింపులు, హామీల ప్రకటన పక్కనపెట్టి కార్యచరణ మొదలుపెట్టకపోతే ఏపీలో బీజేపీపై చెలరేగుతున్న వ్యతిరేకత కారుచిచ్చులా ఇతర రాష్ట్రాలకు వ్యాపిస్తుంది. ఇదే అంశాన్ని గుర్తిస్తున్న కేంద్రం దిద్దుబాటు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది. ఏపీలో పరిస్థితులు సర్దుబాటు చేసేందుకు వెంకయ్యనాయుడికి అప్పజెప్పేందుకు అధినేతలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఉపరాష్ట్రపతిగా ఉన్న వెంకయ్యనాయుడు నేరుగా రంగప్రవేశం చేయకపోయినా సంప్రదింపుల ద్వారా వ్యతిరేక వాతావరణాన్ని చక్కదిద్దేవీలుంది. ఏదిఏమైనా ఏపీలో విభజన హామీలు అమలుతోనే బీజేపీపై ఉన్న వ్యతిరేకత సద్దుమణుగుతుంది. దీనికి యుద్ధప్రతిపాదికన కార్యచరణ రూపొందించాలి. రాష్ట్ర విభజన జరిగినప్పుడు చర్యలు ఎంత వేగవంతంగా నిర్వర్తించారో అదేవిధంగా విభజన హామీల అమలులోనూ అదే వేగం చూపించాల్సిన అవశ్యకత ఉంది.

రూ.16వేల కోట్లు ఏం చేశారు బాబూ?

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు

అమరావతి:
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు, టీడీపీ ప్రభుత్వంపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు మరోసారి విరుచుకుపడ్డారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం రూ.16వేల కోట్లు ఇచ్చిందని, ఆ నిధులను ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం ఇవ్వాల్సిందంతా ఇచ్చేసిందని, ఇంకేం బాకీ ఉన్నామో సీఎం చంద్రబాబు చెప్పాలన్నారు. ఏపీకి కేంద్ర ప్రభుత్వం ఎక్కువే సాయం చేసిందని, అడిగినదానికంటే ఎక్కువ ఇచ్చిందని, సంతృప్తిగా ఉన్నామని గతంలో చాలాసార్లు ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పుడెందుకు మాట మారుస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో తాము ఎదుగుతామని టీడీపీకి భయం పట్టుకుందని సోము వీర్రాజు వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజన చట్టం అమలుకు 2022 వరకు సమయం ఉందని, ఇప్పటి నుంచే ఉద్యమం చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ నాలుగేళ్లలో 60 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. ఇప్పటివరకు రాష్ట్రానికి రూ.16 వేల కోట్లు ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మొత్తాన్ని రైతు రుణమాఫీ పేరుతో ఖర్చుచేసి, అభివృద్ధిని పక్కన పెట్టారని మండిపడ్డారు. వెనుకబడిన జిల్లాలకి రూ.1050 కోట్లు పారిశ్రామిక రాయితీ కేటాయించామని, అయితే వాటిని ఒక్క పరిశ్రమకైనా ఆ నిధులు కేటాయించారా అని ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో టీడీపీ మేనిఫెస్టోలో పేర్కొన్న వాటిని ఒక్కటైనా అమలు చేశారా అని సోము వీర్రాజు సూటిగా ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ ఏదని అడిగారు. టీడీపీ మీడియా ద్వారా రాష్ట్ర ప్రజల ముందు జీజేపీని దోషిని చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుతోందని టీడీపీకి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యలు చేశారు.



వాట్సాప్ కబుర్లు



మాజీ సైనికుడి100వ పుట్టిన రోజు

జమ్ము కశ్మీర్‌లోని సాంబజిల్లాకు చెందిన రుమాల్ సింగ్ అనే విశ్రాంత సైనికోద్యోగి తాజాగా శత జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆయన 1958లో ఉద్యోగ విరమణ చేశారు. విధి నిర్వహణలో నిజాయితీ, అంకిత భావం ఆయన సంపాదించుకున్న ఆస్తి. వందవ పుట్టిన రోజు జరుపుకున్న ఈ సైనికుడికి సంబంధించిన వార్తను నెటిజన్లు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

ప్రధానికి లేఖ




ఇటీవల చోటు చేసుకున్న పీఎన్‌బీ కుంభకోణానికి సంబంధించిన బెంగళూరుకు చెందిన ఎంటర్‌ప్రెన్యూర్ హరిప్రసాద్ ప్రధాన మంత్రి కార్యాలయానికి లేఖ రాశారు. రుణ ఎగవేతకు సంబంధించిన కొని సంస్థల పేర్లను ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు స్వీకరించిన పీఎంఓ కార్యాలయం హరిప్రసాద్ పేర్కొన్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

నలుగురు మాయగాళ్లు



తాజాగా చోటు చేసుకున్న పీఎన్‌బీ కుంభకోణంతో దేశంలో ఉన్న బడా మోసగాళ్ల సంఖ్య నాలుగుకి చేరింది. 2003లో సత్యం కంప్యూటర్స్ ఛైర్మన్ రామ లింగరాజుతో కుంభకోణాలు మొదలయ్యాయి. తాజాగా విజయ్‌మాల్యా 9వేల కోట్ల రూపాయల రుణాలు ఎగవేశాడు. అలాగే నకిలీ స్టాంప్ పేపర్ల తయారీకి సంబంధించి అబ్దుల్ ఖరీంతెల్గి 20వేల కోట్ల రూపాయల నేరానికి పాల్పడ్డాడు. ఇప్పు పీఎన్‌బీ కుంభకోణంలో 11వేల కోట్ల రూపాయలు ఎగవేసి నీరవ్ మోదీ తాజాగా వార్తలకెక్కాడు.

క్లర్కు ఉద్యోగానికి ఉన్నత విద్యావంతుల పోటీ



తమిళనాడులో ఇటీవల ప్రభుత్వం క్లర్కు ఉద్యోగాల నిమిత్తం నిర్వహించిన పరీక్షలకు లక్షల సంఖ్యలో ఉన్నత విద్యావంతులు హాజరయ్యారు. 992 మంది పీహెచ్‌డీ హోల్డర్స్, 23వేల మంది ఎంఫిల్ హోల్డర్స్, 2. 5లక్షల మంది పోస్టు గ్రాడ్యుయేట్లు, 8లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఈ పరీక్ష రాశారు. పదవ తరగతి అర్హతతో ఇచ్చే ఉద్యోగానికి నెలకొన్న ఈ పోటీ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

సంచలన వార్తా పత్రిక
లీడర్

హీరో రేంజ్‌లో విలన్ రెమ్యునరేషన్

విలన్ ఎంత బలంగా ఉంటె హీరో రేంజ్ అంత పెరుగుతుందని మాస్ దర్శకులకు తెలిసినట్టుగా ఎవరికీ తెలియదు. అందుకే వారి సినిమాల్లో సినిమా స్టార్ట్ అవ్వగానే ఎక్కువగా విలన్స్ కనిపిస్తారు. దాదాపు టాలీవుడ్ లో ఉన్న స్టార్ దర్శకులు విలన్స్ ని చూపించడంలో చాలా గ్రేట్ అని నిరూపించుకున్నారు. ఆడియెన్స్ కూడా హీరోని ఎంతగా లైక్ చేస్తారో విలన్ ఎంట్రీ ఇచ్చినప్పుడు కూడా ఒక్కోసారి విజిల్స్ వేస్తారు. ఇక అసలు విషయానికి వస్తే.. ఊర మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కూడా తన ప్రతి కథలో విలన్లను చాలా వైలెంట్ గా చూపిస్తాడు. వారి కోసం స్పెషల్ గా కొన్ని సీన్లను కూడా రాసుకుంటాడు. ఆ తరువాత హీరో పాత్రపై ఎక్కువగా ఆలోచిస్తాడట ఈ దర్శకుడు. రీసెంట్ గా రామ్ చరణ్ తో బోయపాటి ఒక మాస్ కథను ఒకే చేయించిన సంగతి తెలిసిందే. అయితే ఆ కథలో విలన్ పాత్ర చాలా కీలకమట. అందుకోసం బాలీవుడ్ స్టార్ యాక్టర్ వివేక్ ఒబెరాయ్ ని ఫిక్స్ చేసుకున్నాడు.



నారాతో బెంగాల్ బ్యూటీ

చాలా మంది హీరోయిన్స్ ఈ రోజుల్లో రెండు సినిమాలతో హిట్టు అందుకోగానే రెమ్యునరేషన్ గట్టిగా పెంచేస్తున్నారు. దీంతో దర్శకనిర్మాతలు ఎక్కువగా కొత్త అమ్మాయిలను వెతుక్కుంటూ వెళుతున్నారు. అలాగే వారి పాత్రకు కూడా తగిన గుర్తింపు ఉందా లేదా అని కూడా ఆలోచిస్తున్నారు. ఇక అసలు మ్యాటర్ లోకి వస్తే.. రీసెంట్‌గా నారా రోహిత్ సినిమాలో ఒక కొత్త మోడల్ సెలెక్ట్ అయ్యింది. నారా రోహిత్ – పరుచూరి మురళి దర్శకత్వంలో ఒక సినిమా చేయడానికి ఒప్పుకున్నాడు. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోయే ఆ సినిమాకు ఆటగాళ్లు అని టైటిల్ ని కూడా ఫిక్స్ చేశారు. అయితే గత కొంత కాలం గా రోహిత్ కోసం దర్శ కుడు చాలా మంది హీరో యిన్స్‌ని చూశాడు. కొం దరు మీడియం హీరో యిన్స్ పారితోషికం గట్టి గానే అడిగారట. అయితే రోహిత్ కొత్త వారితో వెళితే బెటర్ అనుకోని ఒక బెంగాల్ బ్యూటీని సెలెక్ట్ చేశారట. దర్శనా బానిక్ అనే ఈ మోడల్ రోహిత్ సినిమాతో తెలుగు తెరకు పరి చయం కాబోతోంది. ఈ బ్యూటీ టాలీవుడ్ కి కొత్త అయినా బెంగాలీ సినిమాలకు కొత్త కాదు. ఆల్ రెడీ రెండు సినిమాల్లో చేసింది. అలాగే ప్రస్తుతం ఆరు సినిమాలకు కూడా సైన్ చేసింది. ఇక మోడల్ ప్రపంచంలో ఈ బ్యూటీకి మంచి గుర్తింపు ఉంది.

అనాథాశ్రమానికి నాలుగేళ్లు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: వన్‌టౌన్ కేంద్రంగా ఎంతో మంది వృద్ధులకు బాసటగా నిలుస్తున్న శ్రీ వివేకానంద వృద్ధాశ్రమం ఆదివారం నాల్గవ వార్షికోత్సవం జరుపుకోనుంది, ఈ వృద్ధాశ్రమం ఆవిర్భాం కూడా చాలా గమ్మత్తుగా జరిగింది. నాలుగేళ్ల క్రితం శ్రీస్వామివివేకానంద సేవా సంస్థకు స్వర్ణకారులు ఒక వృద్ధురాలుని తీసుకు వచ్చారు. ఆమెకు కుటుంబ సభ్యులు అందరూ ఉన్న ఎవరూ లేని అనాధిగా నడిరోడ్డుపై వదిలివేశారు. అప్పటికీ ఆమె తీవ్ర అనారోగ్యంగా తిండి లేక నడవలేని స్థితిలో ఉంది. ఆమెకు సంస్థ వైద్యం చేయించి భోజన సదుపాయం కల్పించి ఆశ్రయం ఇచ్చింది. అప్పుడే సంస్థ సభ్యులకు ఒక ఆలోచన వచ్చింది. సంస్థలో అనాధ వృద్ధులకు ఆశ్రయం కల్పించాలని. ఆమె కధ విన్న సంస్థ వారు చలించిపోయారు. ఎంతోమంది అనాధ వృద్ధులు పిల్లల నిర్లక్ష్యానికి గురై ఇబ్బందులు పడుతున్నారని భావించారు. వీరికి చేతనైన సహాయం చేయించాలని సంకల్పించారు. వివేకానంద అనాధ వృద్ధాశ్రమం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. 18.2. 2014లో రామకృష్ణ పరమహంస జయంతి రోజున అనాధ వృద్ధాశ్రమం స్థాపించారు. అప్పటి నుంచి ఆశ్రమంలోని వారికి ప్రతిరోజు ఉదయం టీ. టిఫిన్‌తో పాటు మధ్యాహ్నం, రాత్రి, భోజన సదుపాయం, వారికి సంస్థ కల్పిస్తున్నారు.. అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులకు సంస్థవారు స్వయంగా డాక్టర్లు వద్దకు తీసుకు వెళ్లి వైద్య సహాయాన్ని అందిస్తు న్నారు. దీపావళి, సంక్రాంతి పండ గలని వృద్ధులతో సంస్థ సభ్యులతో జరిపి వారికి మేమున్నామని భరోస కల్పిస్తున్నారు. అంతేకాకుండా సాయం సమయంలో వృద్ధుల కాలక్షేపం కోసం భజన, సంకీర్తన కార్యక్రమాలు, అలాగే ప్రతి సంవత్సరం వృద్ధుల మానసిక ఆనందం కోసం, వారి చివరి కోరిక నెరవేర్చడం కోసం కాశీ ప్రయాణం వంటివి ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం 16 మంది సభ్యులు ఇక్కడ ఆశ్రయం పొందుతున్నారు. వారు కాలం చేసిన తరువాత సంస్థ వారు వారికి దహన సంస్కరాలు చేస్తున్నారు. ఏదైనా అనాధ వృద్ధాశ్రమంలో చేరాలంటే నిబంధనలు ప్రకారం కుటుంబ సభ్యులు, సంబంధితులు ఎవరు లేకపోతేనా ఆయా ఆశ్రమాల్లో ప్రవేశం కల్పిస్తుంటారు. కాని ఇక్కడ అందుకు భిన్నం, కుటుంబ సభ్యులు అందరు ఉన్న పిల్లలు నిర్లక్ష్యానికి గురైన తల్లిదండ్రులు కూడా ఈఆశ్రమంలో ఆశ్రయం కల్పిస్తారు. భవిష్యత్తులో 100 పడకల గల అనాత ఆశ్రమాన్ని, అలాగే జీవ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంస్థ సంకల్పించింది. దీనికి దాతలు సహకరించగలరని ప్రార్థిస్తున్నాను.







ఆ సినిమా మళ్లీ వాయిదా



'ఫిదా' సినిమాతో ఓవర్ నైట్ తెలుగులో స్టార్ అయిపోయిన హీరోయిన్ సాయిపల్లవి. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ద్విభాషా చిత్రం 'కణం'. టాలీవుడ్ యువ కథానా యకుడు నాగశౌర్య ఈ చిత్రంలో సాయిపల్లవికి జోడీగా నటించాడు. ఈ చిత్రం ఫిబ్రవరి 9నే ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. చాన్నాళ్ల కిందటే డేట్ ఇచ్చారు. కానీ కారణాలేంటో తెలియదు కానీ.. ఫిబ్రవరి 23కు ఈ సినిమాను వాయిదా వేశారు.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం ఆ రోజు కూడా ప్రేక్షకుల ముందుకు రాదట. దీన్ని మార్చికి వాయిదా వేసినట్లు సమాచారం. నిజానికి వచ్చే వారాంతంతో తెలుగులో చెప్పుకోదగ్గ సినిమాలేవీ విడుదల కావట్లేదు. 'కణం'ను రిలీజ్ చేస్తే అదే ప్రేక్షకుల ఫస్ట్ ఛాయిస్ అవుతుంది. కానీ ఈ సినిమాను ఎందుకు వాయిదా వేశారో తెలియదు.

బిగ్ బాస్-2లో తారక్ లేనట్టే!!



తెలుగు ప్రేక్షకులు మొదటి సారి ఏదైనా కొత్తగా చుస్తే మళ్లీ దాన్నే కొత్తగా చూడాలని అనుకుంటూ ఉంటారు. ప్రస్తుతం బిగ్ బాస్ సెకండ్ సీజన్ కోసం బుల్లి తెర ప్రేక్షకులు అదే తరహాలో ఆలోచిస్తున్నారు. దేశంలోనే బిగ్గెస్ట్ షోగా గుర్తింపు పొందిన బిగ్ బాస్ తెలుగులో కూడా మంచి ఆదరణ అందుకుంది. దీంతో సెకండ్ సీజన్ ను ఎలాగైనా ఇంకా సరికొత్తగా చూపించాలని నిర్వాహకులు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం బ్యాక్ గ్రౌండ్ వర్క్ కూడా జరుగుతోంది. అంతే బానే ఉంది కానీ.. అసలైన యాంకరింగ్ మజా కంటిన్యూ కాదు అనే టాక్ ఇప్పుడు వైరల్ అయ్యింది. ఎందుకంటే షో ఎవరి వల్ల స్ట్రాంగ్ గా అయ్యిందో వారే ఇప్పుడు చేయడానికి సిద్ధంగా లేరట. అదేనండి వ్యాఖ్యాత జూనియర్ ఎన్టీఆర్. మొదటి సారి బుల్లి తెరపై షోని తన ఇమేజ్ తో నడిపించిన తారక్ సెకండ్ సీజన్ కి వ్యాఖ్యాతగా ఉవహరించడం డౌటే.. ఎందుకంటే తారక్ ఈ ఏడాదిలో రెండు సినిమాలకు కమిట్ అయ్యి ఉన్నాడు. అది కూడా బడా దర్శకుల సినిమాలు కావడం ఒక కారణం. త్రివిక్రమ్ సినిమాతో తారక్ ఒక సినిమాకు కమిట్ అయిన సంగతి తెలిసిందే. మార్చ్ లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ని స్టార్ట్ చేయనున్నారు. ఇక ఆ సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి రాజమౌళి చేయబోయే మల్టి స్టారర్ కి సిద్ధంగా ఉండాలి. ఆ సినిమా షూటింగ్ కి ముందే జక్కన్న వర్క్ షాప్ నిర్వహించనున్నాడు. ఫిట్ నెస్ లో కూడా తారక్ కొన్ని మార్పులు చేయాలి. దానికి తోడు చరణ్ డేట్స్ కూడా మళ్లీ ప్రాబ్లమ్ అవుతుంది.

మతులు పోగొట్టే మెరుపుతీగ



నాజూకు నడుము ఒంపుల వయ్యారం.. నడిచే చందమామ లాంటి లావణ్యం.. చూడగానే మతులు పోగొట్టే మేని సింగారం కన్నడ సీమ నుంచి దిగొచ్చిన సుందరాంగి పూజా హెగ్డేకే సొంతం. ముందు సంప్రదాయానికి చీర కట్టినట్టు ఉండే పాత్రల్లోనే కనిపించినప్పుడు అందంగా ఉందనే పేరొచ్చింది కానీ అవకాశాలే అంతగా రాలేదు. బాలీవుడ్‌లో మొహెంజొదారో లాంటి భారీ చిత్రం చేసినా కెరీర్‌కు ఒరిగిందేం లేకపోయింది. స్టయిలిష్ స్టార్ అల్లు అర్జున్ పక్కన దువ్వాడ జగన్నాథమ్ సినిమాతో రూటు మార్చింది. అందాల ఆరబోతతో అందరినీ తెగ కవ్వించింది. దాంతో కుర్రకారు పూజ పేరే పలవరించడం మొదలెట్టారు. దాంతో ఇటు సినిమా ల్లోనే కాదు... పబ్లిక్ ఫంక్షన్లలోనూ హాటుహాటుగానే కనిపిస్తూ అందరికీ హీటెక్కించడమే పనిగా పెట్టుకుంది. తాజాగా ఓ అవార్డు ఫంక్షన్ కు అమ్మడు రెడీ అయి వచ్చిన తీరు అందరినీ ఊపిరి తీసుకోవడం మరిచిపోయేలా చేసింది. క్లీవేజ్ అందాలు ఆసాంతం ఆరబోస్తూ బ్లాక్ కలర్ డ్రస్ లో అప్సరస అనిపించేలా కనిపించింది. నెలవంకలాంటి మెడపై ఓ డిజైనర్ నెక్లెస్ తో రాకుమారి దిగొచ్చిందేమో అనిపించింది.

ఎలా సెట్ అవుతుందమ్మా రకుల్



ఎంత పెద్ద హీరోయిన్ అయినా ఎన్ని సినిమాలు చేసిన తన డ్రీమ్ రొల్ చేసే అవకాశం మాత్రం చాలా కొద్ది మంది హీరోయిన్లకు మాత్రమే దొరుకుతుంది. దొరకని వాళ్ళు మాకు అలాంటి రోల్ చేయాలని ఉంది అంటూ డైరెక్టర్ లకు హింట్ లు ఇస్తూ ఉంటారు లేదా ఫాన్స్ తో షేర్ చేసుకుంటూ ఉంటారు. అలా రకుల్ కు ఇష్టమైన పాత్ర ఎంటో తెలుసా? కెరీర్ మొదట్లో ఎత్తు పల్లాలను చూసినా – నెంబర్ వన్ రేంజ్ కి ఎదిగిన ఢిల్లీ పిల్ల రకుల్ ప్రీత్ సింగ్. ఈమె ఇపుడు బాలీవుడ్ కు షిఫ్ట్ అయ్యి అక్కడ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. ఈమధ్యనే అయ్యారి అనే దేశ భక్తి సినిమా చేసింది. అది ఇవాళే అనగా ఫిబ్రవరి16 న రిలీజ్ అయ్యి మంచి టాక్ సంపాదిస్తోంది. తనను ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది అని ఒక ఇంటర్వ్యూ లో అడగగా "నాకు అనుష్క – నయనతార సినిమాలు చాలా ఇష్టం. వారి స్క్రిప్ట్ సెలక్షన్ బావుంటుంది. అలాంటి పాత్రలు చేయాలని ఉంది" అంటూ సెలవిచ్చింది. నయన తార – అనుష్క సౌత్ లొనే టాప్ హీరోయిన్లు. అలాంటి సినిమాలు చేయడం అందరికి సాధ్యం కాదు.



తొలి ప్రేమ ఇంకో 5.5కోట్లు

ఈ ఏడాదిలో ఇప్పటిదాకా రిలీజైన సినిమాల్లో అత్యంత అప్లాజ్ తెచ్చుకున్న సినిమా 'తొలి ప్రేమ'నే. ఫిబ్రవరి 9న రిలీజైన ఈ చిత్రానికి అటు విమర్శకుల నుంచి.. ఇటు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. వీకెండ్లోనే కాక ఆ తర్వాత కూడా ఈ సినిమా మంచి ఓపెనింగ్స్ తో దూసుకెళ్లింది. ఈ చిత్రం తొలి వారంలో రూ.17.5 కోట్ల షేర్.. రూ.32 కోట్ల దాకా గ్రాస్ వసూలు చేయడం విశేషం. వరుణ్ తేజ్ కెరీర్లోనే తొలి వారంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రమిది.

మెహబూబా కోసం ఛలో ఫార్ములా



ప్రమోషన్స్ కోసం స్పెషల్ ప్లానింగ్స్ వేయడంలో మన సినిమా వాళ్లు బాగా రాటు దేలారు. ఎలాంటి సినిమా అయినా ప్రమోషన్స్ చేస్తేనే వర్కౌట్ అవుతుందని వారికి బాగా తెలిసొచ్చింది. అందులోనే కొత్త తరహా ప్రయోగాలు చేస్తున్నారు. అయితే ఎక్కువగా స్టూడెంట్స్ ని టార్గెట్ చేస్తున్నారు. కాలేజ్ లో మంచి టాక్ ని సెట్ చేస్తే గాసిప్ లాగా అందరికి పాకుతుందని ఆలోచిం చారేమో గాని యూనివర్సిటీలలో ప్రమోషన్స్ చేయడం మొదలు పెట్టారు. రీసెంట్ గా నాగ శౌర్య హీరోగా చేసిన ఛలో చిత్ర యూనిట్ ఎక్కువగా కాలేజీలలో ప్రమోషన్స్ నిర్వహించారు. అది వారికి చాలా ప్లస్ అయ్యింది. ఆ తరువాత సినిమా రేంజ్ కూడా ఒక్కసారిగా పెరిగిపోయింది. సోషల్ మీడియాలో ఛలో వైరల్ అయ్యింది. ఇక రిలీజ్ తరువాత సినిమాకు మంచి టాక్ రావడంతో మంచి కలెక్షన్స్ తో దూసుకుపోతోంది.

అయితే ఇప్పుడు ఆ ఫార్ములాను మెహబూబా టీమ్ కూడా ఉపయోగిస్తోంది. పూరి ంంజగన్నాథ్ ఈ సినిమాను చాలా కష్టపడి తీశాడు. ఎలాగైనా హిట్ అవ్వాలని ప్రమోషన్స్ జోరును పెంచాడు. రీసెంట్ గా యూనివర్సిటీలో చిత్ర యూనిట్ తో కలిసి ప్రమోషన్స్ బాగానే చేశాడు. హీరో ఆకాష్ హీరోయిన్ నేహా ఇంకా ఛార్మి తదితరులు ప్రమోషన్స్ లో పాల్గొన్నారు. మరి ఛలో సినిమాకు వర్కౌట్ అయినట్టుగా మెహబూబాకి కాలేజ్ ప్రమోషన్స్ ఎంతవరకు వర్కవుట్ అవుతాయో చూడాలి.


Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832**

మోడల్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పెంపు

రావికమతం, న్యూస్‌లీడర్: మండలంలోని మరుపాక ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి సంబంధించి దరఖాస్తుల గడువును ఈ నెల 28వ తేదీ వరకూ పొడిగించినట్టు ప్రిన్సిపాల్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ మేరకు ఆమె శనివారం విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

అక్రమంగా ఉమ్మడి చెట్లు విక్రయం

గ్రామస్తులు ఫిర్యాదు


అక్రమంగా నరికిన చెట్లు

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలోని శిరిజాం పంచాయతీ శివారు ఎస్ఎన్ పురం కాలనీకి చెందిన పైడితల్లమ్మ వనంలో ఉమ్మడి చెట్లు అక్రమంగా విక్రయించారంటూ సూర్యనారాయణపురానికి చెందిన మండల రామునాయుడు, మండల సత్యనారాయణ, మండల పొడుగుపాత్రుడులు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎస్ఎన్‌పురం కాలనీకి చెందిన పరదేశమ్మ ఆలయం ప్రక్కన్న సర్వే నంబరు 99లో సుమారు రెండు ఎకరాల భూమిలో పూర్వం నుంచి పైడితల్లమ్మ వనం ఉందన్నారు. ఇక్కడ వేప, ముసిడి, తుమ్మ, తాటి చెట్లు మానులుగా పెరిగాయన్నారు. అయితే ఈ చెట్లను శిరిజాం సర్పంచ్ పంచాద దాలినాయుడు అనుచరగణంతో ఖండివరంకు చెందిన గెంజి కృష్ణ అనే కర్రల వ్యాపారికి విక్రయించడంతో వారు నరికి తరలించేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు అడ్డుకొని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో తరలింపును అధికారులు ఆపారు. అధికారులు స్పందించి ఈ విక్రయాన్ని పూర్తిగా నిలిపివేయాలన్నారు. అయితే సర్పంచ్ అనుచరగణం మాత్రం ఆలయం ప్రక్కన్న షెడ్డు నిర్మించేందుకు వీటిని విక్రయించామంటున్నారు. ఈ సమస్యపై స్థానిక తహశీల్దార్ భాగ్యవతిని ఫోన్‌లో సంప్రదించగా తమ సిబ్బంది, ఆర్ఐ, వీఆర్వోలు వెళ్లి చూశారని, ఆలయ ప్రక్కన షెడ్డును నిర్మించేందుకు చిన్న కొమ్మలు నరికారు కాని చెట్లను నరకలేదన్నారు. దీంతో ఇరువర్గాలతో కలిసి మాట్లాడటం జరుగుతుందన్నారు.

స్వచ్ఛ పంచాయతీలో వేతనాలు అందని పారిశుద్ధ్య కార్మికులు

చీడికాడ, న్యూస్‌లీడర్: మూడు నెలలుగా వేతనాలు అందక పస్తులు ఉండవలసిన పరిస్థితి నెలకొందని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ పంచాయతీగా జాతీయ స్థాయిలో మూడవ ర్యాంకు సాధించిన చీడికాడ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛ పంచాయతీగా ర్యాంకింగ్ సాధించేందుకు నిత్యం పురవీధులలో తిరుగుతూ చెత్తను సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేవారికి పంచాయతీ నెలకు మూడువేల వేతనం ఇస్తుంది. అయితే మొదట్లో ఉపాధి హామీ ద్వారా ఒక్కొక్కరికి వంద రోజులకు గాను మూడువేలు చొప్పున చెల్లించారని, అనంతరం ఇవ్వడం మానేశారని పారిశుద్ధ్య కార్మికులు తెలిపారు. అయితే పంచాయతీ మాత్రం గ్రామాల పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరిస్తుంది కాని కార్మికులకు కడుపు నింపడంలేదన్నారు. నలుగురు మహిళలు చెత్తను సేకరిస్తుండగా నలుగురు స్వీపర్లు చెత్తను తరలిస్తున్నామని, ఎక్కడ చెత్త కనిపించినా తమను పిలిచి పంపుతున్నారు కాని వేతనాలు ఇవ్వడంలేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తమకు వేతనాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి సత్యప్రసాద్‌ను సంప్రదించగా బిల్లు పెట్టామని, వచ్చిన వెంటనే వేతనాలు చెల్లిస్తామన్నారు.



చీడికాడ స్వచ్ఛ పంచాయతీ కార్యాలయం

తాళ్లపాలెంలో పశు వైద్య శిబిరం


పశు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మురళీ

కశింకోట, న్యూస్‌లీడర్: మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీ శనివారం ఉదయం ప్రారంభించారు. మార్కెట్ కమిటీ అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు ఈ శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు శ్రీనుబాబు, కన్నూరుపాలెం పశు వైద్యాధికారి సుజాత పాల్గొన్నారు. ఈ శిబిరంలో చూడి పశువులకు, యదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధుల పశువులకు చికిత్సలు నిర్వహించారు. ఈ శిబిరానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పాడి రైతులు అధిక సంఖ్యలో తమ పశువులను తీసుకొని వచ్చారు.

ఉద్యోగాలు పేరిట టోకరా



పోలీసులను ఆశ్రయించిన బాధితులు, వారి బంధువులు

చోడవరం, న్యూస్‌లీడర్: నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి లక్షలాధి రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన వైనం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని అంబేరుపురం గ్రామానికి చెందిన వై.రాజునాయుడు గోవాడ గ్రామానికి చెందిన ముగ్గురు నిరుద్యోగుల నుంచి ఒక్కొక్క నిరుద్యోగి నుంచి ఆరు లక్షల వంతున వసూలు చేసి టోకర తినిపించాడు. గతంలో వారి వద్ద నుంచి లక్షలాది రూపాయల వసూలు చేసి వారిపేరిట తప్పుడు గుర్తింపు కార్డులు సైతం వారికి ఇవ్వడంతో నిరుద్యోగులలో ఆశ రేకెత్తింది. అయితే ఇప్పటి వరకు నియామక పత్రాలు రాకపోవడంతో పాటు ఇందులో మోసం జరిగిందని బాధితులు శనివారం గ్రామ పెద్దలను, పోలీసులను ఆశ్రయించారు. అయితే ఇప్పటి వరకు నిందితులపై ఎటువంటి కేసు నమోదు చేయలేదు.

పైలాకు చంద్రన్న సంచార ఉద్యోగులు వినతి


వినతిపత్రం అందిస్తున్న చంద్రన్న సంచార ఉద్యోగులు

మాడుగుల, న్యూస్‌లీడర్: చంద్రన్న సంచార చికిత్సా విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఉదయం ఏపీ జన్మభూమి సమన్వయకర్త, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. చంద్రన్న సంచార చికిత్సా కాంట్రాక్ట్ సంఘం అధ్యక్షులు కేసీహెచ్ నాగరాజు అధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన సంచార ఉద్యోగులు ప్రసాదరావును కలిసి తమ సమస్యలను వివరించారు. చంద్రన్న సంచార విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు వేతనాలు పెంచకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని జిల్లా మంత్రులకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పైలా ప్రసాదరావు వారికి తెలియజేశారు.

చురుగ్గా మంచినీటి పథకం పనులు

నాతవరం, న్యూస్‌లీడర్: మండలంలో తాగునీటి పైలెట్ ప్రాజెక్టు పనులు సకాలంలో పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జయరాం తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంలో భాగంగా తాండవ నదిలో చిక్కుడుపాలెం వద్ద రూ.10కోట్ల వ్యయం చేపట్టిన పనులు పైపులైన్ దశకు చేరుకున్నాయన్నారు. పథకం పూర్తయితే సుమారు 16 గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు అందుతుందని ఆయన వివరించారు. ప్రస్తుతం గన్నవరం మెట్ట ప్రాంతంలో పైపులైన్ పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఆయన వివరించారు.

పైపులైన్ పరిశీలన

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండలంలో కుసర్లపూడి గ్రామానికి తాగునీరు సరఫరా చేసే మెయిన్ పైపు దెబ్బతిని తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీనిపై ఫిర్యాదు అందడంతో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ వర్క్ ఇన్‌స్పెక్టర్ కె.రమణతో కలిసి కుసర్లపూడి సందర్శించారు. సర్పానదిలో దెబ్బతిన్న మెయిన్ పైపులైన్‌ను పరిశీలించారు. దీని మరమ్మత్తుకు పంచాయతీ నుంచి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ తాతాజీకి సూచించారు.

రోగికి ఆర్థిక సాయం


రోలుగుంట, న్యూస్‌లీడర్: మండలంలోని కె.నాయుడుపాలెం గ్రామానికి చెందిన రోగికి విడుదలైన ముఖ్యమంత్రి సహాయనిధిని తెలుగుదేశం పార్టీ నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన చిత్రాడ మాణిక్యం కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో విశాఖకు చెందిన ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొందారు. స్థానిక నాయకుల సూచన మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేశారు. ఈ మేరకు విడుదలైన రూ.25వేలను మండల టీడీపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుములూరు చంద్రమౌళి, వెల్లపు రమణ, అడిగర్ల సూకరాజు, కన్నూరు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం ఏర్పాటుకు చర్యలు

గొలుగొండ, న్యూస్‌లీడర్: అన్ని గ్రామాల్లోనూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని ఎంపిడిఓ సువర్ణరా అన్నారు. మండలంలో పాతమల్లంపేట గ్రామ పంచాయతీలో శివారు ద్వారకానగరం గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం నిర్మాణానికి స్థలసేకరణ చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 24 గ్రామ పంచాయతీల్లో వచ్చే నెలాఖరులోగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు నిర్మాణాలు చేపడతామన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి త్రిమూర్తులు, పాతమల్లంపేట గ్రామ సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

మొదలైన మండల పరిషత్ భవన నిర్మాణం



రావికమతం, న్యూస్‌లీడర్: స్థానిక మండల పరిషత్ కార్యాలయం నూతన భవన సముదాయ నిర్మాణం పనులు మళ్లీ మొదలయ్యాయి. పదేళ్లగా అసంపూర్తిగా ఉండిపోయిన మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయించేందుకు ప్రభుత్వం గతేడాది ఆగస్టులో రూ.85లక్షలు నిధులు మంజూరు చేసింది. టెండర్ ద్వారా నర్సీపట్నంకు చెందిన కాంట్రాక్టంకి నిర్మాణ పనులు అప్పగించారు. అక్టోబరులో పనులు మొదలుపెట్టి దిగువ భాగంలో సగం వరకు ఇటుకలతో గోతలు కట్టి తదుపరి వదిలేశారు. అప్పటి వరకు చేసిన పనులకు రూ.10లక్షల వరకు బిల్లులు గుత్తేదారుడికి చెల్లించాల్సి ఉండగా, ఇంత వరకు చెల్లించకపోవడంతో గుత్తేదారుడు పనులు చేయకుండా ఆపేశారు. దీంతో మండల పరిషత్ భవన నిర్మాణ పనులు నిలిచిపోయాయి. భవన నిర్మాణం ఆగిపోయిన విషయం ఎంపిపి దంగేటి రామకృష్ణ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి కాంట్రాక్టర్‌కి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో కాంట్రాక్టర్ మళ్లీ భవన నిర్మాణ పనులు మొదలు పెట్టారు. గడచిన వారం రోజులుగా పనులు చేయిస్తున్నారు. కాంట్రాక్టర్ ఇంత వరకు చేసిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించారని, ఇకపై భవన నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయే పరిస్థితి లేదని, పూర్తయ్యే వరకు కొనసాగుతాయని ఎంపిపి వివరించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వీసీ కేశవరావు



మాట్లాడుతున్న వీసీ కేశవరావు


సబ్బవరం, న్యూస్‌లీడర్: దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం న్యాయ సేవా కేంద్రంవారు గొటివాడ, సబ్బవరం నందు న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య కేశవరావు హాజరై మాట్లాడుతూ న్యాయ కళాశాలలో స్థాపించిన న్యాయ సేవా కేంద్రం విధులను తెలియపరిచారు. సమాజంలో ప్రతీ వ్యక్తి న్యాయపరమైన విషయాల పట్ల అవగాహన కలిగి ఉంటే సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని, ఎవరికైనా న్యాయపరమైన సమస్యలుంటే వారు సేవా కేంద్రానికి వచ్చి ఉచితంగా న్యాయ సలహాను, సహాయాన్ని పొందాలన్నారు. కొన్ని తగాదాలను కోర్టు వరకు వెళ్లకుండా సమస్యలను పరిష్కరించుకో వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా కేంద్రం కన్వీనరు భాగ్యలక్ష్మి, స్టూడెంట్ మెంబర్స్ పాల్గొని గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూవివాదాలు, కుటుంబ తగాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం పొందడానికి గల అర్హతలను, ఫోరమ్స్ గురించి తెలియజేసే కరపత్రాలను స్త్రీలకు సంబంధించిన చట్టాల పట్ల అవగాహనకై బుక్ లెట్స్‌ని ఉచితంగా ప్రజలకు అందించారు. ఈ సదస్సుకు గొటివాడ గ్రామ సర్పంచ్ రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిల్లల్లో పోషకాహారలోపం లేకుండా చూడాలి


పోషకాహారం అందిస్తున్న ఎస్ఐ స్వామినాయుడు

మునగపాక, న్యూస్‌లీడర్: పిల్లల్లో పోషకాహారలోపం లేకుండా చర్యలు తీసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని ఎస్ఐ అల్లు స్వామినాయుడు అన్నారు. మండలంలో ఉమ్మలాడ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు తన సొంత నిధులతో పోషకాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసీడీఎస్ ఇచ్చిన పౌష్టికాహారం కోసం మేము సైతం అనే పిలుపు మేరకు ఈ కేంద్రంలో పిల్లలకు తన సొంత నిధులతో ఆరు నెలల పాటు పౌష్టికాహారం అందిస్తామన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతా లక్ష్మి మాట్లాడుతూ బిడ్డ భవిష్యత్తు వారి పోషణ స్థితిపై ఆధారపడి ఉంటుందని, లోప పోషణ పిల్లల భవిష్యత్తుకై గ్రామంలో గల యువకులు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శేషు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి, మార్చి నెలల్లో నూతన దేవాలయాల ప్రతిష్ట


నిర్మాణంలో ఉన్న దేవాలయాలు



ఎలమంచిలి, న్యూస్‌లీడర్: సమరసత సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో విశాఖ జిల్లాలో నిర్మాణం జరుగుతున్న 65 దేవాలయాలు ఫిబ్రవరి, మార్చి నెలల్లో ప్రతిష్ఠా కార్యక్రమాలు జరగనున్నాయని అనకాపల్లి డివిజన్ ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధరరావు తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి సమరసత సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో విశాఖజిల్లాలో 40 మండలాల్లో హిందూ ధర్మంపై ప్రతీ గ్రామంలో ఆయా మండలాల ధర్మ ప్రచారక్‌లు రామాలయాల్లో భజనలు సామూహిక హారతి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవాలయాల కేంద్రంగా భక్తులు వచ్చే ఏర్పాటు చేస్తున్న తరుణంలో సమరసత సేవా ఫౌండేషన్ పనితీరును చూసి తిరుమల తిరుపతి దేవస్థానాలు వారు దేవాదాయ ధర్మదాయ ఆర్థిక సహాయంతో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో 500 దేవాలయాలు ఎస్సీ,ఎస్టీ, మత్స్యకార కాలనీలు, గ్రామాలలో నిర్మాణం చేసేందుకు ఇవ్వగా ఇందులో విశాఖ జిల్లాలో 65 దేవాలయాలు మైదాన ప్రాంతంలో 28 మండలాల్లో ఎస్సీ, ఎస్సీ, మత్స్యకారులకు 33 దేవాలయాలు, 11 మండలాల్లో ట్రైబల్స్ (ఎస్టీ)లకు 32 దేవాలయాలు నిర్మాణం గత పది నెలల నుంచి జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే ఆరు దేవాలయాలు ప్రతిష్టాపన జరగడం ఆయా దేవాలయాల వద్ద తిరుమల తిరుపతి దేవస్థానములు శ్రీవేంకటేశ్వరుని కళ్యాణాలు కూడా జరపడం జరిగిందన్నారు. ఈ దేవాలయాలు అన్ని ఉత్తర కోస్తా ధర్మ ప్రచారక్ రేజేటి నర్సింహాచార్యులు పర్యవేక్షణలో నిర్మాణం అవుతున్నాయని, ఈ దేవాలయాలు అన్ని ఈ నెల 22, 26, 28 తేదీలలో సుమారు 25 దేవాలయాలు ప్రతిష్ఠాపన జరగనున్నాయని, మిగతా దేవాలయాలు మార్చి నెలలో ప్రతిష్ఠాపన జరగనున్నాయని తెలిపారు. టీటీడీ, దేవాదాయశాఖ ద్వారా ఈ దేవాలయాలకు దేవాలయ కమిటీ ఎకౌంట్‌లో ఐదు లక్షలు నిర్మాణ ఖర్చు వేయగా దీనికి తోడు కొంత మంది దాతల సహకారంతో విగ్రహాలు ఏర్పాటు, ఆలయ అభివృద్ధికి రావడం విశేషమని, ఇప్పటికే గిరిజన గ్రామ దేవాలయాలకు విగ్రహాలు కూడా టీటీడీ వారే సమకూర్చారని, ఈ దేవాలయాలు అదే కులస్తులు సంఘంగా ఏర్పడి వారే కట్టుకోవడం వల్ల దానిని పోషణలోను కూడా విశేష ఆదరణ చూపుతున్నారన్నారు.



అర్చన శిక్షణ : దేవాలయం ఏ కులస్తులకు ఇస్తున్నారో అదే కులం నుంచి చదువుకున్న యువకునికి టీటీడీ వారు 15రోజులు పాటు అర్చక శిక్షణ తిరుపతిలో ఇచ్చి వారికి నూతన వస్త్రాలు, పూజా సామగ్రితో పాటు ప్రశంసాపత్రం అందజేస్తున్నారు. రానున్న రోజుల్లో వీరికి నెలకి గౌరవ వేతనం కూడా ఏర్పాటు చేశారు.


మాట్లాడుతున్న గంగాధర్


ఇళ్ల స్థలాల కోసం ఇరువర్గాల ఘర్షణ

మెంటాడ : పేదలకు ప్రభుత్వం ఇస్తున్న ఇళ్ల స్థలాల విషయంలో వైఎస్ఆర్, టిడిపి నేతల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ అరుపులు కేకలు వైఎస్ఆర్‌సిపి స ఈనియర్ నాయకులు చొక్కాకు సన్యాసినాయుడు, వైస్ ఎంపిపి చలుమూరి వెంకటరావు (టిడిపి నేత)ల మధ్య మాటల యుద్ధం చివరకు తోపులాటల వరకు దారితీసింది. మండలంలోని గుర్ల తమ్మిరాజుపేట గ్రామంలో 2006 సంవత్సరంలో ప్రభుత్వం రైతుల నుంచి ఇళ్ల స్థలాలు కొరకు 2 ఎకరాలు భూమి కొనుగోలు చేసింది. అప్పట్లో కొంత మందికి పట్టాలిచ్చారు. ఖాళీగా ఉన్న స్థలాలను పేదలకు ఇవ్వాలని కోరుతూ ఇటీవల గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు పేదల ఇల్ల స్థలం విషయమై గ్రామానికి డిప్యూటీ తహశీల్దార్ అప్పారావు, రెవెన్యూ అధికారిణి వెంకటలక్ష్మి శుక్రవారం గ్రామానికి వెళ్లి సమస్యను పరిష్కరించేందుకు వెళ్లారు. అధధికారుల మాటలను పక్కనపెట్టి గ్రామస్థులు మధ్య వైరం పెరిగింది. సర్వే నెం.62/9, 62/13, 62/26లలో 81 మందికి పట్టాలిచ్చారు. కొందరు ఇళ్లు కట్టుకున్నారు. కొంతమంది ఆర్థిక స్థోమత లేనందున ఖాళీగా వదిలేసారు. 21 మంది పేదలు స్థలాలు కొరకు దరఖాస్తు చేయగా వీరిలో అధికార పార్టీ నేతలు 21 మందిలో 13 మంది పేర్లు తొలగించారు. అర్హతులున్న వ ఆరిని తొలగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పీఎఫ్ బకాయి చెల్లించండి

మంత్రి లోకేష్‌కు జెడ్పీ ఛైర్‌పర్సన్ విన్నపం


మంత్రి లోకేష్‌తో మాట్లాడుతున్న స్వాతీరాణి

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఉద్యోగుల పిఎఫ్ బకాయి వెంటనే చెల్లించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతీరాణి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌బాబును కోరారు. ఈ మేరకు అమరావతిలో ఆయనను కలిసి విన్నవించారు. జిల్లా వ్యాప్తంగా జెడ్పీ ఉద్యోగులకు ప్రస్తుతం రూ.5.5కోట్ల పిఎఫ్ బకాయి ఉందని తెలిపారు. ఏటా రూ.1.5కోట్ల మేర చెల్లించాల్సి వస్తోందని వివరించారు. దీనివల్ల జిల్లాలో అభివృద్ధి పనులకు ఆటకం కలుగుతోందని తెలిపారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తే జెడ్పీకి ఆర్థిక భారం తగ్గుతుందని, తద్వారా అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు. దీంతోపాటు ఎంపిడిఓ కార్యాలయాల్లోని కంప్యూటర్ ఆపరేటర్లకు 10నెలలుగా వేతనాలు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని ఛైర్‌పర్సన్ కోరారు. ఈ రెండు సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి లోకేష్ సానుకూలత వ్యక్తం చేశారు.